ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి

ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

సంపుటి - 02 సంచిక -99 పేజీలు - 08 వెల - 04/-

గురువారం 23 జనవరి 2025

6లో

రాజధాని అమరావతికి హడ్కో రుణం

రూ.11వేల కోట్లు విడుదల చేసిన సంస్థ

ముంబై బోర్డు సమావేశంలో నిర్ణయం

మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి

ట్రంప్ చర్యలపై భారత్ నిశిత పరిశీలన

ఆచితూచి వ్యవహరిస్తున్న మోడీ సర్కార్

6లో

అప్పుడు ఐటి..ఇప్పుడు ఏఐ

ఏఐ యూనివర్సిటీలో భాగస్వాములు కండి

బిల్‌గేట్స్‌ను కోరిన సిఎం చంద్రబాబు

దావోస్,జనవరి 22: ఆంధ్ర ప్రగతి:

గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని ఏపీ సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు దావోస్ పర్యటన కొనసాగుతోంది. పర్యటనలో భాగంగా మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్‌తో చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని సీఎం కోరారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా ఉన్నప్పుడు మైక్రో సాఫ్ట్ పెట్టడంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయని చంద్రబాబు గుర్తు చేశారు. దక్షిణ భారత్‌లో గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఏపీని గేట్‌వేగా నిలపాలని లోకేశ్ కోరారు. శరవేగంగా అభివృద్ధి చెందుతోన్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న వరల్డ్ క్లాస్ ఏఐ యూనివర్సిటీ సలహామండలిలో భాగస్వాములు కావాలని కోరారు. సీఈవో హెల్త్ ఇన్నొవేషన్, డయాగ్నస్టిక్స్ ఏర్పాటుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఆఫ్రికా తరహాలో హెల్త్ డ్యాష్‌బోర్డ్‌ల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. బిల్‌గేట్స్ సలహాలు రాష్ట్ర ఐటీ అభివృద్ధికి దోహదపడతాయన్నారు.మిగతాది 2లో...

తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చుతాం...

మచిలీపట్నం పోర్టుతో అనుసంధానం చేస్తాం: రేవంత్ రెడ్డి

తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌస్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్న సీఎం

డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తామన్న ముఖ్యమంత్రి

హైదరాబాద్ అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి

తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని మచిలీపట్నం పోర్టుకు ప్రత్యేక రోడ్డు, రైలు మార్గాలతో అనుసంధానం చేయనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణలో డ్రైపోర్టును నిర్మించి వేర్ హౌస్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ డ్రైపోర్టును సమీపంలోని మచిలీపట్నం పోర్టుకు అనుసంధానం చేస్తామన్నారు. దావోస్‌లో ప్రపంచ ఆర్థిక ఫోరమ్, సీఐఐ, హీరో మోటో కార్ప్ నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో సీఎం పాల్గొన్నారు.మిగతాది 2లో...

మహారాష్ట్రలో రైలు ప్రమాదం...

ప్రయాణికుల మీదకు దూసుకెళ్లిన రైలు...12 మంది మృతి

,జనవరి 22: ఆంధ్ర ప్రగతి:

మహారాష్ట్రలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. జలగావ్ జిల్లాలో పరండా రైల్వే స్టేషన్ సమీపంలో కర్ణాటక ఎక్స్ ప్రెస్ ఢీకొట్టడంతో 12 మంది మృతి చెందారు. పుష్పక్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో మంటలు చెలరేగాయన్న వదంతులతో ప్రయాణికులు భయాందోళనలకు గురై చైన్ లాగి కిందికి దిగారు. భయంతో పట్టాలు దాటుతున్న ఆ ప్రయాణికులను మరో ట్రాక్ వేగంగా దూసుకొచ్చిన కర్ణాటక ఎక్స్ ప్రెస్ ఢీకొట్టింది. ఈ ఘటనలో 12 మంది మృతి చెందారు. దీనిపై సమాచారం అందుకున్న రైల్వే అధికారులు వెంటనే స్పందించి, ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ప్రమాద తీవ్రతను బట్టి మరణాల సంఖ్య పెరిగే అవకాశముందని భావిస్తున్నారు.



2లో

మైనారిటీల ఆర్థికాభివృద్ధికి రాయితీ రుణాలు

రాష్ట్రంలో49218 మంది లబ్ధిదారులకు చేయూత

2024-2025 కు రూ.326 కోట్లు ఖర్చు

రాష్ట్ర ప్రభుత్వ రాయితీ 50% రూ.152.50 కోట్లు

బ్యాంకుల ద్వారా మిగతా 50% లబ్ధిదారులకు

నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పనకు అదనంగా రూ. 21.07 కోట్లు

మైనార్టీల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందడుగు

రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

మంత్రాలయం వేదపాఠశాల విద్యార్థులు మృతి

కర్ణాటకలోని హంపి క్షేత్రానికి వెళుతుండగా ఘటన

కర్నూలు:మంత్రాలయం,జనవరి 22: ఆంధ్ర ప్రగతి:

కర్ణాటకలో బుధవారం వేకువజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన విద్యార్థులు కర్ణాటక వెళ్తుండగా.. సింధనూరు సమీపంలో వాహనం బోల్తా పడిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు, డ్రైవర్ చనిపోయారు. ఈ ప్రమాదంలో మరికొందరు విద్యార్థులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను సింధనూరు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మంత్రాలయం నుంచి వేదపాఠశాల విద్యార్థులు కర్నాటకలోని హంపి క్షేత్రంలో జరిగే ఆరాధన కార్యక్రమానికి వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది.మృతులు మంత్రాలయం, ధారవాడ, గంగావతి కి చెందిన వారిగా గుర్తించారు.మిగతాది 2లో...

తెలుగు రాష్ట్రాలకు న్యాయమూర్తులు

తెలంగాణకు నలుగురు..

ఎపికి ఇద్దరు కేటాయింపు

2లో

దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు

చంద్రబాబు, రేవంత్, ఫడ్నవీస్‌ల కలయిక

6లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

కర్ణాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

(మొదటి పేజి తరువాయి)

ఈ ఘటనపై మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుభుధేంద్ర తీర్థ స్వామి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. ఈ ఘటనలో చనిపోయినవారి మృతదేహలకు పోస్ట్‌మార్టమ్ నిర్వహించిన తర్వాత స్వగ్రామాలకు తరలించనున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు.. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

అప్పుడు ఐటి...ఇప్పుడు ఎఐ

(మొదటి పేజి తరువాయి)

చాలాకాలం తర్వాత చంద్రబాబును కలవడం ఆనందంగా ఉందని ఈ సందర్భంగా బిల్‌గేట్స్ అన్నారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు.
బిల్‌గేట్స్‌తో భేటీపై సీఎం చంద్రబాబు ట్వీట్
చేశారు. '1995లో ఐటీ, 2025లో ఏఐ అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిను చాలా కాలం తర్వాత కలవడం ఆనందంగా ఉందని మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై తన సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. అంతకుముందు బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబుతోపాటు మంత్రి నారా లోకేష్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా బిల్స్ గేట్స్‌తో సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తమపై నమ్మకంతో మైక్రోసాఫ్ట్ కేంద్రాన్ని నెలకొల్పడం ద్వారా హైదరాబాద్ రూపురేఖలు మారి పోయిన విషయాన్ని ఈ సందర్భంగా బిల్ గేట్స్‌కు గుర్తు చేశారు. అలాగే దక్షిణ భారతదేశంలో బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ కార్యకలాపాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గేట్‌వేగా నిలపాలని కోరారు. ఇక శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ఏపీలో ఐటీ అభివృద్ధికి సహాయ, సహకారాలను అందించాలని బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి చేశారు.ఈ రాష్ట్రంలోని ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ ఎకో సిస్టమ్‌ను నడపడానికి ఆఫ్రికాలో హెల్త్ డ్యాష్ బోర్డ్‌ల తరహాలో సామాజిక వ్యవస్థాపకతలో ఫౌండేషన్ తరపున నైపుణ్య సహకారాన్ని సైతం అందించాలంటూ బిల్స్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు కోరారు. మీ సహకారంతో స్థానికంగా ఉత్పత్తులపై ప్రపంచ ఆవిష్కరణలను అమలు చేసేలా తమ ప్రభుత్వం పని చేస్తుందని బిల్ గేట్స్‌కు సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.

తెలంగాణకు తీరప్రాంతం లేని లోటును పూడ్చుతాం...

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రపంచస్థాయి అత్యున్నత ప్రమాణాలతో హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అందరూ సహకరించాలని కోరారు. హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, అత్యంత వేగవంతమైన, పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి రావాలన్నారు. తెలంగాణలోని నాలుగు కోట్ల మంది ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించేందుకు సహకరించాలని కోరారు.ప్రజలు తక్కువ ఖర్చుతో వేగంగా ప్రయాణించాలనేది ప్రభుత్వ ఆకాంక్ష అన్నారు. పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో ప్రపంచంలోనే అత్యుత్తమ మొబిలిటీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యుత్ వాహనాలను ప్రోత్సహించేందుకు రోడ్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్ ఛార్జీలను రద్దు చేశామన్నారు.
దేశంలో అత్యధిక ఎలక్ట్రానిక్ వాహనాల విక్రయాలు తెలంగాణలోనే జరుగుతున్నట్లు చెప్పారు. పర్యావరణ అనుకూల వాహనాల కోసం జీహెచ్ఎంసీలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో కోటికి పైగా జనాభా ఉందని, 100 కిలోమీటర్ల మేర మెట్రో లైన్లను నిర్మిస్తున్నట్లు చెప్పారు

అయోధ్యలో వైభవంగా తొలి వార్షికోత్సవం

భారీగా తరలివచ్చిన భక్తజనం

అయోధ్య,: అయోధ్యలో రామ్ లల్లా విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ తొలి వార్షికోత్సవం సందర్భంగా బుధవారం దేశం అంతటి నుంచి వేలాది మంది భక్తులు రామ్ మందిరాన్ని దర్శించుకున్నారు. అయోధ్యలో కొత్తగా నిర్మించిన ఆలయంలో రామ్ లల్లా విగ్రహానికి గతేడాది జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో ఆ మైలురాయి ఉత్సవం జరిగింది. గట్టి భద్రత ఏర్పాట్ల మధ్య శ్రీరాముని విగ్రహ దర్శనార్థం బుధవారం సాయంత్రం పొద్దుపోయేంత వరకు ఆలయానికి వస్తూనే ఉండగా, 'జై శ్రీరామ్' పవిత్ర నినాదం మిన్నంటిందని అధికారులు తెలియజేశారు. ఇంతకు ముందు ఈ నెల 11 నుంచి 13 వరకు శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వార్షికోత్సవాన్ని శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నిర్వహించింది. ఆ సమయంలో కూడా లక్షలాది మంది భక్తులు శ్రీరాముని దర్శనార్థం అయోధ్యకు వచ్చారు. బుధవారం వేలాది మంది భక్తులు వచ్చారని అధికారులు తెలిపారు.

తెలంగాణకు రూ.45,500 కోట్ల భారీ పెట్టబడి

ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ

సన్ పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులతో 7వేల మందికి ఉద్యోగాలు

హైదరాబాద్,: తెలంగాణలో భారీ పెట్టుబడులపై దావోస్‌లో మరో కీలక ఒప్పందం జరిగింది. రూ.45,500 కోట్ల పెట్టుబడులతో సన్ పెట్రో కెమికల్స్ ఎంవోయూ చేసుకుంది. భారీ పంప్డ్ స్టోరేజీ పవర్, సోలార్ పవర్ ప్రాజెక్టుల ఏర్పాటుపై ఒప్పందం జరిగింది. రాష్ట్రంలోని నాగర్ కర్నూల్, మంచిర్యాల, ములుగు ప్రాంతాల్లో ప్రాజెక్టులు ఏర్పాటు కానున్నాయి. సన్ పెట్రో కెమికల్స్ ప్రాజెక్టులతో 7వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం తెలిపింది. దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో మూడో రోజు తెలంగాణకు భారీగా పెట్టుబడులు వచ్చాయి. సన్ పెట్రో కెమికల్స్ సంస్థ తెలంగాణలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. తెలంగాణలో రూ.45,000 కోట్లు ఇన్వెస్ట్ చేసేందుకు ఆ సంస్థ అంగీకరించింది. ఈ మేరకు దావోస్‌లో తెలంగాణ ప్రభుత్వంతో సన్ పెట్రో కెమికల్ సంస్థ ఎంవోయూ చేసుకుంది. రాష్ట్రంలో భారీ పంప్డ్ స్టోరేజ్ జల విద్యుత్తు, సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఈ ఒప్పందంతో దాదాపు రాష్ట్రంలోని 7,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటివరకు దావోస్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం చేసుకున్న భారీ ఒప్పందం ఇదే కావడం గమనార్హం. రాష్ట్రానికి భారీ పెట్టుబడి రావడం పట్ల సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, తెలంగాణ అధికారుల బృందం సంతోషం వ్యక్తం చేసింది. దావోస్‌లో జరుగుతోన్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ బృందం వెళ్లిన విషయం తెలసిందే. రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా తెలంగాణ టీమ్ వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అవుతున్నారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అవకాశాలు, ప్రభుత్వం కల్పించే రాయితీల గురించి కంపెనీలకు వివరిస్తున్నారు. ఇప్పటికే యూనీ లివర్, స్కైరూట్, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంస్థ వంటి సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తాజాగా సన్ పెట్రో కమికల్స్ సంస్థ కూడా భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది.

గీత కులాలకు మరో 335 మద్యం దుకాణాల కేటాయింపు

అమరావతి,,**జనవరి 22:** ఆంధ్ర ప్రగతి:
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-26 మద్యం పాలసీలో భాగంగా గీత కులాలకు 335 మద్యం దుకాణాలను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది.
ఈ కేటాయింపు సామాజిక న్యాయం, సమానత్వం, మరియు గీత కులాల సాధికారతను ప్రోత్సహించడంలో కీలకభూమిక పోషిస్తుంది.
గీత కులాలు ఆంధ్రప్రదేశ్‌లో తాటి తాగు సంప్రదాయ వృత్తిని కొనసాగించే సమూహాలు. వీరిని వివిధ ప్రాంతాల్లో యాట గౌడ్, ఎడిగ, గౌడ (గమల), కలాలీ, శ్రీసయన (సెగిడి), మరియు సెట్టిబలిజా అనే పేర్లతో పిలుస్తారు. ఈమేరకు విడుదల చేసిన నోటిఫికేషన్ లోప్రధాన అంశాలు
1. 10% అదనపు దుకాణాల కేటాయింపు: గీత కులాలకు 10% అదనపు మద్యం దుకాణాలను కేటాయించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడం లక్ష్యం.
2. జనాభా ఆధారంగా పంపిణీ: 2016 స్మార్ట్ పల్స్ సర్వే ఆధారంగా జిల్లా వారీగా గీత కులాల జనాభా

నిష్పత్తి ప్రకారం దుకాణాల కేటాయింపు జరుగుతుంది
3. షెడ్యూల్ ప్రాంతాలు: షెడ్యూల్ ప్రాంతాల్లో గీత కులాలకు మద్యం దుకాణాల కేటాయింపు ఉండదు.
4. ఒక్క వ్యక్తికి ఒక లైసెన్స్: లాభాలు ఎక్కువ మందికి అందేలా, ఒక్క వ్యక్తికి ఒక లైసెన్స్ మాత్రమే ఇచ్చే విధానం అమలు చేస్తారు.
5. తగ్గించిన లైసెన్స్ ఫీజు: గీత కులాల దుకాణాల వార్షిక లైసెన్స్ ఫీజు సాధారణ దుకాణాల ఫీజుతో పోలిస్తే 50% తక్కువగా ఉంటుంది.

దరఖాస్తు విధానం:
దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్, లేదా హైబ్రిడ్ విధానంలో స్వీకరిస్తారు. దరఖాస్తుదారులు తమ కుల ధృవీకరణ పత్రం మరియు స్వస్థల ధృవీకరణ పత్రం అందించాలి.
ఎంపిక ప్రక్రియ డ్రా విధానంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతుంది.
లైసెన్స్ కాలపరిమితి:
ఈ దుకాణాల లైసెన్స్ గడువు 30 సెప్టెంబర్ 2026 వరకు మాత్రమే ఉంటుంది.
ఈ నిర్ణయం గీత కులాలకు ఆర్థిక స్వావలంబనను అందించడంలో కీలకంగా నిలుస్తుంది. లైసెన్సుల కేటాయింపులో పారదర్శకత, సమానత్వాన్ని పాటిస్తూ, గీత కులాల సాధికారతకు బాటలు వేస్తుంది. తాజా నోటిఫికేషన్ తో గీత కులాలు సామాజికంగా, ఆర్థికంగా ముందుకు దూసుకెళ్లేందుకు సహకారం అందుతుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం, నిషేధం మరియు ఎక్సైజ్ శాఖ ఈ ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేస్తుంది

మైనారిటీల ఆర్థికాభివృద్ధికి రాయితీ రుణాలు

అమరావతి,**జనవరి 22:** ఆంధ్ర ప్రగతి:
రాష్ట్రంలోని మైనార్టీ వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా, మైనార్టీల ఆర్థికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రణాళిక అమలుకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.2024-2025 ఆర్థిక సంవత్సరానికి అర్హత కలిగిన మైనార్టీలకు స్వయం ఉపాధి,నైపుణ్య, ఉపాధి కల్పన కోసం రూ.326 కోట్లు ఖర్చు చేసేందుకు, క్షేత్రస్థాయిలో అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు మైనారిటీ సంక్షేమ శాఖ చర్యలు చేపట్టిందని బుధవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. మైనార్టీలకు రాయితీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం తరపున రూ.152.50 కోట్లు, వెచ్చింపుకు పాలనాపరమైన అనుమతులను జారీ చేస్తూ జీవో విడుదల చేసిందని తెలిపారు. మరో 50% రూ.152.50 కోట్లు రుణ మొత్తాన్ని బ్యాంకుల ద్వారా లబ్ధిదారులకు ఇవ్వనున్నట్లు తెలిపారు.నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పనకు అదనంగా రూ. 21.07 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. బ్యాంకు లింకేజీ ద్వారా రాయితీ రుణాలను 19,790 మందికి, నైపుణ్య శిక్షణ ఉపాధి కల్పన ద్వారా 29,428 మందికి మొత్తం లబ్ధిదారులు 49,218 మంది ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూతను ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు.
కేటగిరీల వారీగా రాయితీ రుణాల మంజూరు
మైనార్టీల సంక్షేమ, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వార్షిక రాయితీ రుణ మంజూరు ప్రణాళికలో కేటగిరీల వారీగా రుణాలను మంజూరు చేయబోతున్నట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. స్వయం ఉపాధి కింద 19790 మంది లబ్ధిదారులకు వారు ఏర్పాటు చేసుకునే యూనిట్ల వారిగా మూడు విభాగాలుగా గుర్తించి రుణాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో 15000 మంది లబ్ధిదారులకు రూ.లక్ష లోపు రుణం, 3040 మంది లబ్ధిదారులకు రూ. 1 లక్ష నుండి రూ. 3 లక్షల వరకు,1525 మంది లబ్ధిదారులకు రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు,225 మంది లబ్ధిదారులకు రూ. 8 లక్షలు ప్రకారం రుణం అందించనున్నట్లు తెలిపారు.లిప్రతి స్కీమ్ లో కనీసం 40% మహిళలకు చోటు కల్పిస్తారు. రూ. లక్ష లోపు రుణాలు మంజూరులో కిరాణా, పాన్, చికెన్, మటన్, పండ్లు, కూరగాయలు స్టాల్స్ ఏర్పాటు, ఎలక్ట్రికల్ రిపేరీ, సైకిల్ షాప్ లో తదితర యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు ఇస్తారు.రూ. 1 లక్ష నుండి రూ. 3 లక్షల లోపు ఏసి, ఫ్రిడ్జ్ రిపేరీ, ఆటోమొబైల్ స్పేర్ పార్ట్స్, బ్యాటరీ సర్వీసింగ్, సెల్ ఫోన్ రిపేరీ, మటన్,చికెన్ షాప్ లు, చెప్పుల షాపులు, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీ పార్లర్ తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు రుణాలు అందిస్తారు.రూ. 3 లక్షల నుండి రూ. 5 లక్షల వరకు ఆటోమొబైల్ సెక్టార్, ట్రాన్స్ పోర్టు సెక్టార్, ఫ్యాబ్రికేషన్ సెక్టార్ తదితర యూనిట్ల ఏర్పాటుకు రుణాలు అందిస్తారు. ఔత్సాహిక వ్యాపారవేత్తలుగా ఎదగాలనుకునే వారికి మండల కేంద్రాలు, పురపాలక, నగరపాలక కేంద్రాలలో ఉన్నవారికి జనరిక్ మందుల దుకాణాలు, ఆటోమొబైల్ యూనిట్లు, ఫిట్ నెస్ సెంటర్లు తదితర యూనిట్లు ఏర్పాటు చేసుకున్నందుకు రూ. 8 లక్షలు రాయితీ రుణం మంజూరు చేయడం జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. మైనారిటీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి, నైపుణ్యాభివృద్ధి శిక్షణలో భాగంగా25,000 మందికి, మైనార్టీ మహిళలకు స్వయం ఉపాధి కింద టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ తదితర వాటిల్లో 3,428 మందికి, మైనార్టీ ఎంపవర్మెంట్ కింద ఆటోమొబైల్ సెక్టార్, ఈవెంట్ మేనేజ్మెంట్, ఫిజియోథెరపీ తదితర వాటిల్లో 1000 మంది మైనార్టీలకు,మొత్తం 29,428 మందికి శిక్షణ ఇవ్వబోతున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో చిత్తశుద్ధితో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో మైనార్టీల సంక్షేమానికి అప్పటి పాలకులు తూట్లు పొడిచారని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 6 నెలల కాలంలోనే అన్ని రంగాలలో పూర్తిగా బ్రష్టు పట్టి పోయిన రాష్ట్రాన్ని గాడిన పెట్టేందుకు సీఎం చంద్రబాబు అహర్నిశలు చేస్తున్న కృషితో అప్పటి సమస్యల పరిష్కారం వేగవంతంగా కొలిక్కి వస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం బడ్జెట్లో కేటాయింపులకు అనుగుణంగా వార్షిక ప్రణాళిక ప్రకారం నిధుల మంజూరు, తదుపరి అభివృద్ధి చర్యలు, ఆర్థిక చేయూతకు రాయితీ రుణాలు, మైనార్టీల ఆర్థిక అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

జనసేన పార్టీలో నయా జోష్

అమరావతి,**జనవరి 22:** ఆంధ్ర ప్రగతి:
ఏపీలో టీడీపీ వైసీపీ బలమైన ప్రాంతీయ పార్టీలుగా ఉన్న నేపధ్యంలో మూడవ పార్టీకి స్పేస్ ఏదీ అన్న చర్చ ఉంటూనే ఉంది. అయితే పవన్ కళ్యాణ్ జనసేనను స్థాపించిన తరువాత దశాబ్ద కాలంలో రచించిన వ్యూహాల కారణంగా జనసేన మూడవ పార్టీగా ఏపీ పాలిటిక్స్ లో ఎమర్జ్ కాగలిగింది. జనసేన 2014లో పోటీ చేయలేదు, 2019లో పోటీ చేసినా కూడా అధినేత పవన్ రెండు సీట్లలో ఓటమి పాలు అయ్యారు. పార్టీకి ఒకే సీటు దక్కింది. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఏడు శాతం కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. ఫలితంగా జనసేన 2019లో సాధించిన తాత్కాలిక గుర్తు గాజు గ్లాస్ అయితే అలా దక్కునా మానునా అన్న సందేహాలతోనే అయిదేళ్ల కాలం గడచింది. అయితే జనసేన 2024 ఎన్నికల్లో అనేక వ్యూహాలతో ముందుకు సాగింది. ఎందరు ఏ విధంగా మాట్లాడినా లేక రెచ్చగొట్టినా కూడా విడిగా పోటీ చేయలేదు. టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ జట్టుని విడవకుండా కూటమిలో చేర్చి తాను లాభపడి ఆయా పార్టీలకూ రాజకీయ లాభం చేకూర్చింది. దాని ఫలితంగానే పోటీ చేసిన 21 సీట్లనూ జనసేన గెలుచుకుంది. అంతే కాదు ఏకంగా 8 శాతం ఓటు షేర్ ని సాధించింది. దాంతో జనసేనకు కేంద్ర ఎన్నికల సంఘం గుడ్ న్యూస్ వినిపించింది. ఆ పార్టీకి గాజు గ్లాస్ గుర్తుని శాశ్వతం చేస్తూ ఏపీలో జనసేనను రిజిష్టర్ పార్టీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం ప్రకటించింది. దీంతో జనసేన కూడా ఏపీలో టీడీపీ వైసీపీలతో సరిసమానంగా రాజకీయం చేసేందుకు జనమెరిగిన గుర్తు గాజు గ్లాస్ తో దూకుడు చేసేందుకు మంచి ఆస్కారాన్ని ఈసీ కల్పించినట్లు అయింది. ఇక మార్చి 14న జనసేన ఆవిర్భావ సభలు పిఠాపురం వేదికగా జరగబోతున్నాయి. ఈ సభలలో పదేళ్ళ పార్టీ రాజకీయ ప్రస్థానం ముగించుకుని పదకొండో ఏట అడుగుపెడుతున్న నేపధ్యాన్ని పూర్తిగా గుర్తు చేసుకుంటారు. సమీక్షించుకుంటారు. అధికారంలోకి జనసేన వచ్చిన తరువాత తొలిసారి జరుగుతున్న పార్టీ ప్లీనరీ అన్నది ఇప్పటిదాకా ఉన్న ఉత్సాహం అయితే ఇపుడు మరో కొత్త హుషార్ ఆ పార్టీకి దక్కుతోంది అదేంటి అంటే జనసేనకు శాశ్వతంగా పార్టీ గుర్తు. ఇది నిజంగా జనసేన సాధించిన అపూర్వ విజయంగా భావిస్తున్నారు. జనసేన గాజు గ్లాస్ జనాలలో ఉంది. అయితే ఇంతకలం ఫ్రీ సింబల్ కావడం వల్ల జనసేనకు ఇబ్బంది ఏర్పడింది. ఇక మీదట జనసేన సొంత గుర్తుతో పోటీకి దిగవచ్చు. పొత్తులు అన్నవి ఉన్నా లేకున్నా కూడా ఆ పార్టీ జెండా ఎగరవేయగలదు అన్న ధీమాను ఈ గుర్తు కలుగచేస్తోంది. ఏ రాజకీయ పార్టీకి అయినా ఊపిరి ప్రాణమూ గుర్తు మాత్రమే. అటువంటి గుర్తుని సాధించిన జనసేన చాలా ఆత్మ విశ్వాసాన్నే నింపుకుని ప్లీనరీ సభలకు ముస్తాబు కాబోతోంది. రానున్న రోజులలో జనసేన రాజకీయ దూకుడు ఏ విధంగా ఉంటుందో కూడా చూడాల్సిందే అని అంటున్నారు.

తెలుగు రాష్ట్రాలకు పలువురు న్యాయమూర్తులు

తెలంగాణకు నలుగురు..ఎపికి ఇద్దరు కేటాయింపు

న్యూఢిల్లీ,**జనవరి 22:** ఆంధ్ర ప్రగతి:తెలుగు రాష్ట్రాల హైకోర్టులకు పలువురు న్యాయమూర్తుల నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోద ముద్ర వేశారు. అందుకు సంబంధించిన నియామక ఉత్తర్వులను బుధవారం కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ విడుదల చేసింది. అందులోభాగంగా తెలంగాణ హైకోర్టుకు నలుగురు న్యాయమూర్తులు జస్టిస్ రేణుక ఎర్రా, జస్టిస్ నర్సింగరావు నందికొండ, జస్టిస్ తిరుమల దేవి ఎడ, జస్టిస్ మధుసూధనరావు బొబ్బిలి రామయ్యలను నియమించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు ఇద్దరు న్యాయమూర్తులు.. జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ, జస్టిస్ యడవల్లి లక్ష్మణరావులను నియమించింది. తెలుగు రాష్ట్రాల

హైకోర్టులకు పలువురు న్యాయమూర్తులను ఎంపిక చేసేందుకు సుప్రీంకోర్టు ప్రధాన నాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో ఇటీవల న్యూఢిల్లీలో సమావేశమైంది. అందుకు పలువురు న్యాయమూర్తుల పేర్లను కేంద్రానికి సిఫార్స్ చేసింది. వీరి నియమాకానికి సంబంధించి.. ఈ రోజు రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేసింది. అయితే హైకోర్టులో మొత్తం 37 మంది న్యాయమూర్తులు ఉండాల్సి ఉంది. కానీ ప్రస్తుతం 28 మంది న్యాయమూర్తులే ఉన్నారు. ప్రస్తుతం కొలీజియం సిఫారసు చేసిన ఇద్దరూ వస్తే ఆ సంఖ్య 30కి చేరుతుంది. మరో ఏడుగురు న్యాయమూర్తుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అలాగే తెలంగాణ హైకోర్టులో పలు ఖాళీలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో నలుగురు న్యాయమూర్తుల పేర్లను సిఫార్స్ చేశారు. వీరు న్యాయమూర్తులుగా ప్రమాణం చేయనున్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 23 జనవరి 2025

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి..!

-భక్తులకు చిన్న ఇబ్బందులు కూడ కలుగకూడదు. -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి శ్రీశైలం/నంద్యాల, జనవరి 22:
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడ తలెత్తకుండా శ్రీస్వామి అమ్మవార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు, శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ మహమ్మద్ అన్వర్ ఆలీ, సబ్‌కలెక్టర్ సాదిక్ త్రివినాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు సమన్వయముతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. శాఖల వారిగా సమీక్షిస్తూ, అవసరమైన ప్రతిపాదనలను సమర్పిస్తే దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సమన్వయం చేసి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు చేసే ఏర్పాట్లపై 200 శాతం పకడ్బంది ప్రణాళికలు రూపొందిస్తే 100 శాతం అమలులోకి వస్తాయన్నారు. ప్రధానంగా పారిశుద్ధ్యం, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, రవాణా, భక్తులకు శీఘ్రదర్శనం తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా వెంటనే స్పందించి ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. లక్షల మంది పాదయాత్ర భక్తులు వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. భీముని కొలను, కైలాసద్వారం ప్రాంతాల్లో ప్రమాదానికి గురైన బాధితులకు స్ట్రేచ్చర్లు, అంబులెన్సులను కూడా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ డిఎంఅండ్ హెచ్ఓను ఆదేశించారు. క్యూలైన్లలో స్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వేచివుండే భక్తులు ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సూచించారు. తెలంగాణా, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 800 బస్సులు వచ్చే అవకాశం వుందని ట్రాఫిక్ అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికలతో పార్కింగ్ చేసుకుని తిరిగి వెళ్ళేందుకు సూచిక బోర్డులతో పాటు తగు సూచనలను జారీ చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సమాచారం నిమిత్తం హెల్ప్ డెస్క్ కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి తగు సమాచారాన్ని

భక్తులకు తెలపాలన్నారు. శ్రీశైలక్షేత్ర పరిధిలో శానిటేషన్ సిబ్బందితో ఎక్కడ చెత్తా చెదారం, మురికికాల్వలు శుభ్రం తదితర పారిశుద్ధ్య పనులను 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసేలా చర్యలు తీసుకుకోవాలని డీపిఓ ను ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న చెక్‌పోస్టులలో ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు ఎలాంటి రుసుం తీసుకోకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో దోమల నియంత్రణకు ఫాగింగ్ మిషన్లు వినియోగించాలని మలేరియా అధికారులను సూచించారు. హోటళ్ళలో విక్రయించే తినుబండరాలను శ్యాంపిల్స్ ను సేకరించి తనిఖీ చేయడంతో పాటు ధరల సూచికల బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజి అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అమలు చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సమకూర్చాలని ఎపీఎస్పి డీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయముతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో జరిగిన చిన్న చిన్న లోటుపాట్లు వుంటే సరిచేసుకోవాలని సూచించారు. ఫారెస్ట్, పోలీసు అధికారులు సహకరించి సాక్షి గణపతి సమీపంలో ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాలలో అన్ని శాఖలు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని అధికారులను సూచించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు శ్రీశైలంలో భక్తులకు చేస్తున్న ఏర్పాట్లపై పిపిటి ద్వారా వివరించారు. అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు మాట్లాడుతూ క్యూ లైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దాదాపు 3 వేల పోలీసు సిబ్బందితో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమార్కులు

-అడ్డుకున్న ప్రభుత్వ డంప్ యార్డు నిర్వాహకులకు బెదిరింపులు.
-అక్రమ ఇసుకాసురుల లారీలను సీజ్ చేసిన పోలీసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్న అక్రమ ఇసుకాసురులని పోలీసులు పట్టుకున్నారు. రెండు లారీల్లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమాచారాన్ని అందుకున్న నంద్యాల రూరల్ పోలీసులు కాపు కాచి పట్టుకున్నారు. కడప జిల్లానుంచి కొందరు అక్రమార్కులు ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా నంద్యాల తదితర ప్రాంతాలకు తరలిస్తున్నారు. మరో వైపు ఇసుకను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో ప్రభుత్వము స్వయంగా డంప్ యార్డులను ఏర్పాటు చేసింది. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు ఉన్నా లారీ యాజమాన్యాలు ఇసుకను రీచ్ నుంచి ప్రభుత్వ డంప్ యార్డుకు తరలించాలి. అయితే... కొందరు అక్రమార్కులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను దొంగ బిల్లులతో రవాణా చేస్తున్నారు. దీంతో సామాన్యునికి అందుబాటు ధరలో ఇసుకను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం నీరుగారి పోతుంది. ఆధార్ కార్డ్ ఒకరిది, రవాణా మరొకరి పేరుతో జరుగుతున్నట్టు పోలీసులు గుర్తించారు. ఎవ్వరూ కూడా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా , ముఖ్యముగా లారీ యాజమాన్యాలకు స్థానిక డంప్ యార్డు నిర్వాహకుల అనుమతి తీసుకొని ఇసుకను తరలించాలి. కానీ... అక్రమ మార్గం లో దొంగచాటు రవాణాకు అలవాటు పడిన కొందరు అక్రమార్కులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నడుచుకుంటూ ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నారు. ఇదే విషయాన్ని స్తానిక ప్రభుత్వ డంప్ యార్డ్ నిర్వాహకులు అక్రమార్కులకు చెప్పినా ఏ మాత్రం వినిపించుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమార్కులు అడ్డదారిలో ఇసుక తరలింపు, అధిక ధరకు అమకాలు చేస్తుండటంతో ... సామాన్య ప్రజలకు ఇసుక అందకుండా పోతుంది. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నంద్యాల రూరల్ పోలీసులు బుధవారం తనిఖీలు చేపట్టారు. కడప జిల్లా నుంచి నంద్యాలకు అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడుతో వెళుతున్న రెండు ఇసుక లారీలను (టిప్పర్స్) పట్టుకొని రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే విధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే.. కఠిన చర్యలు తప్పవని నంద్యాల రూరల్ పోలీసులు అక్రమారులను హెచ్చరించారు. ఇసుకను ప్రభుత్వం ఏర్పాటు చేసిన డంప్ నుంచి మాత్రమే అమ్మకాలు, కొనుగోళ్లు జరుపాలని పోలీసులు పేర్కొన్నారు.

పట్టణంలోలో వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
పోరాట వీరుడు వడ్డే ఓబన్నకు నంద్యాల జిల్లాలో ఎక్కడన్నా గాని విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బుధవారం నంద్యాల జిల్లా వడ్డెర సంఘం కార్యాలయంలో ఏపీ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శి చల్లా వెంకటేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగుల గోపాలు బుధవారం నాడు ఉదయం 12 గంటలకు ఆయన ఫోటోకు పూలమాలలు వేసి విలేకరులతో వీరు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నిరక్షత్యాన్ని ఎదిరించిన స్వాతంత్ర సమరయోధుడు తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరుగుబాటు చేసిన దిశాలి శ్రీ వడ్డే ఓవన్న మండలాల పరిధి లో ఎక్కడన్నా ఒడెర్లంతా అక్కడ బాధ్యత తీసుకొని వడ్డే ఓమన్న పోరాటాలు గుర్తించి మండలాలలో గాని జిల్లాలో గాని స్థలం కేటాయించి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వడ్డెర సంఘం నాయకులు అంతా కోరుకుంటున్నారు.

మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి.

-గాయపడిన మహిళను సొంత కాన్వాయ్‌లో ఆసుపత్రికి తరలింపు.!

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 22: రాష్ట్ర మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి నంద్యాల మార్గంలో ప్రయాణిస్తుండగా, పాణ్యం సమీపంలోని తమ్మరాజు పాలెం గ్రామం దగ్గర ప్రమాదవశాత్తు బైక్ మీద నుంచి కింద పడడంతో రోడ్డు మీద తీవ్ర గాయాలతో పడి ఉన్న మహిళను చూసి మంత్రిగారు వెంటనే తన కాన్వాయ్‌ను ఆపి, ఘటనా స్థలానికి వెళ్లారు, తీవ్ర గాయాలతో రక్తసిక్తమై, స్పృహలో లేని ఆ మహిళను వెంటనే తన కాన్వాయ్‌లో స్వయంగా పాణ్యం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు, ఆదేశాలు జారీ చేశారు. సకాలంలో మహిళ ప్రాణాలు కాపాడి, తన మానవత్వాన్ని చాటుకున్న మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి పై స్థానికులు ప్రశంసలు కురిపించారు.

సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీత మాధవీలతకు ఘన సన్మానం

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
2025 జాతీయ ఉత్తమ మహిళా ప్రతిభా అవార్డును అందుకున్న బాల అకాడమీ పాఠశాల ప్రిన్సిపల్ మాధవీలత ని రవి కిండర్ గార్టెన్ పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో దండె.దస్తగిరి (రాయలసీమ ఏపీపీఎస్ఎ రీజియన్ ప్రెసిడెంట్)పడకండ్ల. సుబ్రహ్మణ్యం(కోఆప్షన్ కౌన్సిలర్ రవికిండర్ గార్టెన్ కరెస్పాండెంట్) ఎం. జి.వి.రవీంద్రనాథ్ (రవీంద్ర ఎడ్యుకేషనల్ కరెస్పాండెంట్ బాల అకాడమీ) రవి కిండర్ గార్టెన్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దండె.దస్తగిరి మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తే విజయం లభిస్తుందని తెలిపారు. బాల అకాడమీ రవీంద్రా విద్యాసంస్థల కరస్పాండెంట్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ క్రమశిక్షణతో ఉన్న విద్య సంస్కార వంతుల్ని చేస్తుంది అని తెలియజేశారు రవికిండర్ గార్టెన్ కరస్పాండెంట్ పడకండ్ల. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ అలుపెరగక చేసే ప్రయత్నం సత్ఫలితాలను ఇస్తుందని తెలియజేసారు అవార్డు గ్రహీత బాల అకాడమీ ప్రిన్సిపల్ మాధవీలత గారు మాట్లాడుతూ బాల్య వివాహం చేసుకొని కృషితో విద్య నేర్చుకుని కట్టుబాట్లను ఎదిరించి బాలికా విద్య కోసం నిరంతరం శ్రమించి అవమానాలను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని స్త్రీల జీవితంలో వెలుగులు నింపిన మహిళా మూర్తి సావిత్రిబాయి పూలే ఆ మహిళా మూర్తి జన్మదినం రోజున ఈ అవార్డును అందుకోవడం చాలా ఆనందాన్ని కలిగించిందని అందరి ప్రోత్సాహం సహాయం నాకు మరింత బలాన్ని చేకూర్చిందని కర్తవ్యాన్ని బాధ్యతను మరింత బలోపేతం చేసుకోవాలని ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని తెలుసుకున్నాని అన్ని రంగాలలో తమ సత్తా చాటుతూ ముందుకు సాగుతున్న మహిళలందరికీ అభినందనలు కానీ నేటి సమాజంలో కనీస అక్షర జ్ఞానం లేకుండా సరైన సౌకర్యాలు లేకుండా భర్త సంపాదన పై ఆధారపడి ఎన్నో ఇబ్బందులతో జీవితాన్ని గడుపుతున్న మహిళలకు నేను నేర్చుకున్న చదువు వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే నా ధ్యేయం ఈ లక్ష్యసాధనలో నా కృషిని అందించడానికి సర్వదా నేను సంసిద్ధురాలై ఉంటానని నా కృషిని గుర్తించి నాకు ఈ అవార్డును అందించిన కె. ఎస్.లక్ష్మణరావు, నాగయ్య కు ఈ సభాముఖంగా కృతజ్ఞతలు తెలుపుతూ 151 మంది మహిళలకు ఈ అవార్డును అందించిన వారి ఔదార్యానికి అభినందనలు తెలియజేసారు.

కోడిపందెం ఆడుతున్న 11 మంది పై కేసు నమోదు.

-రూ 43,400 నగదు ,10, మోటార్ సైకిల్లు ,2 పందెం కోళ్ళుస్వాధీనం.

ఆంధ్ర ప్రగతి రుద్రవరం జనవరి 22:
మండలంలోని హరినగరం గ్రామ సమీపంలో కోడిపందెం ఆడుతున్న 11 మందిని కేసు నమోదు చేసినట్లు ఎస్సై వరప్రసాద్ తెలిపారు. బుధవారంస్థానిక పోలీస్ స్టేషన్ ఆయన మాట్లాడుతూ హరి నగరం సమీపంలో కోడిపందాలు ఆడుతున్నారని సమాచారం అందడంతో సిబ్బందితో దాడి చేశామన్నారు. ఇందులో భాగంగా రుద్రవరం, గోవిందపల్లి, ఆళ్లగడ్డ, బాచేపల్లి, రామచంద్రపురం, సుద్ధపల్లి గ్రామాలకు చెందిన 11 మంది కోడిపందాలు ఆడుతుండగా వారిని అదుపులోకి తీసుకున్నామన్నారు. వారి వద్ద నుంచి రూ 43400 నగదు 10, మోటార్ సైకిల్, 2 పందెం కోళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరందరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

జిల్లా పోలీసు అధికారులతో డీజీపీ ద్వారకా తిరుమల రావు సమీక్ష

-నేరాల నియంత్రణలో జిల్లా పోలీసుల పనితీరును అభినందించిన డిజిపి.

-ముమ్ముందు మంరింత స్ఫూర్తితో పనిచేయండి.

-జిల్లాలో శాంతిభద్రతల పరిస్థితిని డీజీపీకి వివరించిన ఎస్పీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:

ఆంధ్రప్రదేశ్ డీజీపీ ద్వారకా తిరుమలరావు జిల్లా పోలీస్ కార్యాలయంలో కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో నేరాల పరిస్థితిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.

ముందుగా డీజీపీ ద్వారకా తిరుమలరావు నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయానికి రాగానే కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.అనంతరం జిల్లా సాయుద బలగాలనుండి గౌరవ వందనం స్వీకరించారు.అనంతరం సమీక్షా సమావేశంలో ముందుగా జిల్లా ఎస్పీ శ్రీ అదిరాజ్ సింగ్ రాణా నంద్యాల జిల్లాలో నేరాల నియంత్రణకు తీసుకున్న చర్యల గురించి డీజీపీ కి వివరించారు. ఈ సంధర్భంగా డీజీపీ గారు మాట్లాడుతూ వివిధ రకాల నేరాల నియంత్రణలో పోలీసు అధికారులు తీసుకున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని,నేరాల నియంత్రణలో పోలీసు అదికారులు వారి సిబ్బంది కృషి అభినందనీయమని ప్రశంసించారు.రాష్ట్రవ్యాప్తంగా కూడా నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రస్తుతం నేరాలు అదుపులో ఉన్నాయన్నారు.ముఖ్యంగా పోలీస్ అధికారులు, సిబ్బంది సైబర్ నేరాలు,ముఖ్యమైన కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని, నేరాల నియంత్రణకు ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.నిబద్ధతగా పనిచేసి జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించాలని ఆదేశించారు.

జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆసాంఘిక శక్తులను అడ్డుకునేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో డ్రోన్స్, సీసీ కెమెరాలు వాడుతున్నామన్నారు.నేరాలు జరిగే ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన నేరస్తులను కనుగొనడం జరుగుతుందని మరియు జిల్లాలో ఫింగర్ ప్రింట్ యూనిట్ బలోపేతం చేయడం ద్వారా వివిధ రకాల కేసులలో నేరస్తులను కనుగొని కేసులను ఛేదించడం జరిగిందని తెలియజేశారు.క్రైమ్ డిటెక్షన్ లో సిసి ఫుటేజ్ ఆధారాలు చాలా కీలకపాత్ర పోషిస్తాయని, వీటి కోసం రాష్ట్రంలో 18 వేల సిసి కేమరాలను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా లక్ష కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో డిజిపి తో పాటు కర్నూలు రేంజ్ డి ఐ జి కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా , అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, నంద్యాల ఎస్డిపిఓ మంద జావళి ఆల్ఫోన్స్ , డీఎస్పీలు రవికుమార్,శ్రీనివాస్ జిల్లా ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

యూరియా కొరత పై జేసీ దృష్టికి..!

-రెండవ పంటకు యూరియా కొరత లేకుండా చేస్తా.

-మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:

నంద్యాల పార్లమెంటు పరదిలో యూరియా కొరత సమస్యను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ దృష్టికి సీనియర్ న్యాయవాది,మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ నీ కలిసి యూరియా సమస్య,వేరు శనగ రైతుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు.జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ యూరియా,వేరు శనగ రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల, గోస్పాడు,మహానంది,బండి ఆత్మకూరు,ఆళ్లగడ్డ,బనగానపల్లి,గడివేముల తదితర ప్రాంతాల్లో యూరియా కొరత అధికంగా ఉందన్నారు.కూటమి ప్రభుత్వం లో నేటికీ ఇబ్బందులు లేకపోవడం,సకాలంలో వర్షాలు పడటంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని అన్నారు.గత ప్రభుత్వ హయంలో వర్షాలు పడకపోవడంతో ఒక ఏడాది రైతులు పంటలు వేసుకోలేని పరిస్థితి ఎదురైందని అన్నారు.ఈ ఏడాది నీళ్లు పుష్కలంగా ఉండడంతో రైతన్నలు రెండవ పంటకు సిద్ధం అయ్యారని అన్నారు.రైతులు అధిక సంఖ్యలో రెండవ పంటకు సిద్ధం కావడంతో తగినంత యూరియా లేక ఇబ్బందులు పడుతుండడంతో జేసీ దృష్టికి తీసుకొని వెళ్లడంతో సానుకూలంగా స్పందించారన్నారు.కృష్ణ పట్నంలో 9 వేల టన్నుల యూరియా ఉండడంతో వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా ఇక్కడికి తెప్పించేందుకు ఒకే చెప్పారన్నారు.ప్రతి గ్రామంలో రైతులు యూరియా,డి.ఏ. పి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే యూరియా అధిక మొత్తంలో వచ్చేందుకు కృషిచేస్తున్నానని అన్నారు.కె. సి.కెనాల్,తెలుగు గంగ,బోర్ల క్రింద పంటలు సాగుచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.అనంతరం మార్క్ ఫెడ్ కార్యాలయం కు వెళ్లి అధికారి హరినాథ్ రెడ్డి తో మాట్లాడి రైతులకు యూరియా సమస్య లేకుండా ప్రతి గ్రామంలో రైతులకు యూరియా అందరికీ చేరే విధంగా చూడాలన్నారు.ఆయన వెంట రైతులు భూపాల్ రెడ్డి,గోవిందా రెడ్డి,సత్యం రెడ్డి,ఫరూఖ్,షఫీ ఉల్లా,మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ల వెరిఫికేషన్ నిష్పక్షపాతంగా నిర్వహించాలి.

-డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:

సామాజిక పింఛన్ల అనర్హత పేరిట ఈనెల 23వ తేదీ నుంచి 6000 పెన్షన్లపై పొందుతున్న వారికి తనిఖీ చేయడం కొనసాగుతున్న నేపథ్యంలో ఫేక్ సర్టిఫికెట్లతో పెన్షన్లు తీసుకుంటున్న నకిలీ వికలాంగుల పెన్షన్లను తొలగించి, అర్హులైన దివ్యాంగులకు పెన్షన్లను తొలగించకుండా న్యాయం చేయాలని డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి ప్రభుత్వాన్ని కోరారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెన్షన్లు వెరిఫికేషన్ పేరుతో నకిలీ వికలాంగుల ఫేక్ సర్టిఫికెట్లను తొలగించి అర్హులైన వికలాంగుల కు పింఛన్లు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నందుకు స్వాగతిస్తున్నామని, కాకపోతే దివ్యాంగుల పెన్షన్ వెరిఫికేషన్ అనేది నిష్పక్షపాతంగా, చిత్తశుద్ధితో నిర్వహించాలన్నారు. నంద్యాల మరియు చుట్టుపక్కన మండలాల్లోని మానసిక వికలాంగులకు పెన్షన్ వెరిఫికేషన్ ఆదోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో నిర్వహించడంపై మానసిక వికలాంగులతో పాటు వారి తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, దాదాపుగా నంద్యాల నుండి నాలుగు గంటల ప్రయాణంతో అవస్థలు పడుతున్నారన్నారు. నంద్యాల జిల్లా అయినప్పటికీ జిల్లా స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో మానసిక వికలాంగులకు పింఛన్ల పునఃపరిశీలన కార్యక్రమం నిర్వహించడంలో అధికారులు విఫలమైనారు అన్నారు. 2016 వికలాంగుల చట్టంలో ఉన్న అంశాలలో భాగంగా అధికారులే దివ్యాంగుల వద్దకు ఆదోనిలో ఉన్న డాక్టర్స్ ను నంద్యాల జిల్లా ఆసుపత్రిలో పిలిపించి ఇక్కడ ఉన్న మానసిక వికలాంగులందరికీ ఇక్కడే పెన్షన్ల వెరిఫికేషన్ చేయాలని, అలాగే ఫేక్ సర్టిఫికెట్లు ఇచ్చిన డాక్టర్ల పైన కూడా చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు డీపీ. మస్తాన్ వలి పత్రికాముఖంగా కోరారు.

అర్హులైన దివ్యాంగులకు ఎవరికైనా అన్యాయం జరిగినా వారి తరపున న్యాయపోరా టం చేయడానికి డిసేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ సిద్ధంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సహాయ కార్యదర్శి ఎల్లయ్య, సభ్యులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పిల్లలలో నైపుణ్యాలను వెలికి తీయడానికి నంది బాలోత్సవాలు దోహద పడతాయి.

-ఉత్సాహభరితంగా ప్రారంభమైన నంది బాలోత్సవాలు. -పలువురు ని ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృత నృత్య కార్యక్రమాలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:

విద్యార్థులకు విజ్ఞాన సము పార్జనలుగాను,ప్రతిభ పాటవాలు, ప్రదర్శించడానికి వారిలో నైపుణ్యాలను వెలికి తీయడానికి మంచి కేంద్రాలుగా నంది బాలో త్సవాలను భావిస్తున్నామన్నామని జిల్లా విద్యాశాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి అన్నారు.నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నంది ద్వితీయ బాలోత్సవాలు బుధవారం నంద్యాల మున్సిపల్ టౌన్ హల్ నందు ఉత్సాహ భరింతంగా, అట్టహసంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు జరిగే ఈ బాలోత్సవాలలో మొదటి రోజు జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలల నుండి 3 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా పాల్గొన్న జిల్లా విద్యా శాఖ అధికారి పి. జనార్దన్ రెడ్డి మధు చిన్నపిల్లల వైద్య నిపుణులు డా.రాకేష్ రెడ్డి,ఈ ఎన్ టి వైద్య నిపుణులు డా, శ్రీకాంత్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి నంది విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ బి. రామరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డి ఈ ఓ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలలో సహజ సిద్ధమైన నైపుణ్యాలు, వారిలోని స్కిల్ ను వెలికి తీయడానికి, మన భారత దేశ కళలు నైపుణ్యాలను సజీవంగా ఉంచడానికి ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరమన్నారు. నంది బాలోత్సవాలు నంద్యాల జిల్లా లో జరగడం అదృష్టంగా భవిస్తున్నామన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పిల్లలలో ఉత్సాహం, చదువు పట్ల ఆసక్తి, మన సంస్కృతి సంప్రదాయల పట్ల ఆసక్తి కనపరచడానికి ఉపయోగ పాడుతాయాన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజ్ఞాన కేంద్రానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఎంతో మంది విద్యార్థులను తయారు చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.పిల్లలలో సృజనాత్మకత కలలను వెలికి తీయడం కోసం ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని డిఇఓ పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నంది బాలోత్సవం పేరుతో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, నంద్యాల జిల్లాలో ప్రధానంగా జరగడం గర్వకారణంగా ఉందని నిర్వాహకులను డీఈఓ అభినందించారు. నంది బాల ఉత్సవాలు పిల్లలలో సంస్కారాన్ని నేర్పడానికి దొహద పడతాయని ఆయన అన్నారు.చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాకేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో మన వికాసం పెంపొందించడం కోసం నంది బారోత్సవాలు ఉపయోగపడతాయన్నారు. కేవలం చదివే కాకుండా ఇలాంటి ఉల్లాసవంతమైన కార్యక్రమాల్లో పాల్గొనడం వలన విద్యార్థుల ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. సెవెన్ హిల్స్ ఆసుపత్రి అధినేత మారుతి కుమార్ మాట్లాడుతూ నంది బాలోత్సవాలు పేరుతో వేలాదిమంది విద్యార్థులను ఒకే చోటికి తీసుకొని వచ్చి పలు రకాల సంస్కృతిక కార్యక్రమాలు వ్యాసరచన వక్రత్వ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. చెవి, ముక్కు గొంతు ఆసుపత్రి వైద్య నిపుణులు డా.శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలలో విలువలు పెంపొందించడానికి,ఈ కార్యక్రమాలు పిల్లలలో సత్ ప్రవర్తన నేర్పుతుందన్నారు.ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో తన పని తాను చేయనుకోవడం లో పిల్లలు చాలా వెనుకబడి ఉన్నామని ఇంకా తల్లి దండ్రులపైన ఆధారపడుతున్నారన్నారు. ఒకరి పట్ల గౌరవ భావన పెరగాలన్నారు.అలాంటి భావాలు నేర్చుకోవాలంటే నంది బాలోత్సవం లాంటి వేదికలు ఉపయోగపడతాయన్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నుండి నేర్చుకోవడమే కాకుండా విద్యార్థి తనకు తానుగా సత్ప్రవర్తన ఇలాంటి వేదికల ద్వారా నేర్చుకోవాలని ఆయన సూచించారు .కార్యక్రమంలో బాలోత్సవ ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి జి. భాస్కర్ రావు, గౌరవ సలహాదారులు శంకరయ్య,ఆర్గనైజింగ్ కార్యదర్శి డి. మౌలాలి,కోశాధికారి గురు స్వామి,కార్య నిర్వాహక సభ్యులు ప్రసాద్,గోపాల్, సుధాకర్,మాణిక్యం శెట్టి, నాగేంద్ర, డి.లక్ష్మణ్,ఎం ఆర్ నాయక్,శివ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రం లో నంది విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన నంది ద్వితీయ బాలోత్సవాలకు విశేష స్పందన లభించింది.మొదటి రోజు దాదాపు 12 రకాల కార్యక్రమాలు ను నిర్వహించారు.మొదటి రోజు జరిగిన కార్యక్రమాల్లో జూనియ ర్స్ కు విచిత్ర వేషధారణ, శాస్త్రీయ నృత్యం,దేశ భక్తి గీతాలు, చిత్రలేఖనం లో జూనియర్స్, సబ్ జూనియర్స్ కు, సీనియర్స్ కు జరుగగా, వ్యాస రచన తెలుగు, ఇంగ్లీష్, జూనియర్స్, సీనియర్స్ కు, కవితా రచన, కథా రచన జూనియర్స్, సీనియర్స్ కు, కార్టున్ లో సీనియర్స్ కు నచ్చిన ప్రదేశం గురించి ఉత్తరం రాయడం పై జూనియర్స్, సీనియర్స్ కు పోటీలు నిర్వహించారు. అలాగే సీనియర్స్ కు ఏక పత్రాభినయం, జానపద గీతాలు, జానపద నృత్యలు నిర్వహించారు.ఈ పోటీలకు విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది.

నంది బాలోత్సవాలలో చిన్నారులు ప్రదర్శించిన హలో సాంస్కృతిక నృత్య, జానపద నృత్య కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

మాజీ ఆర్మీ దౌలత్ ఖాన్ మృతి బాధాకరం

మంత్రి.ఎన్ఎండి ఫరూక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:

నంద్యాల పట్టణంలోని 6 వ వార్డు నందు నివాసం ఉంటున్న మాజీ సైనికులు దౌలత్ ఖాన్ మృతి చాలా బాధాకరమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం రాజ్ టాకీస్ నందు మాజీ సైనికుల సంక్షేమ సంఘం నాయకులు మంత్రి ఎన్ఎండి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యను వివరించడం జరిగింది సమస్యను విన్న మంత్రివర్యులు ఫరూక్ వెంటనే స్పందిస్తూ చనిపోయిన మాజీ సైనికుడు దౌలత్ ఖాన్ కూతురికి మున్సిపాలిటీలో ఏదో ఒక జాబ్ ఇప్పిస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
గురువారం 23 జనవరి 2025

జిల్లా కలెక్టర్ ప్రారంభించిన

శీతల గడ్డంగి.. నిరుపయోగం

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 22:

నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి దాదాపు ఆరు ఏడు నెలల క్రితం మండలంలోని బుక్కాపురంలో శీతల గడ్డంగి ప్రారంభించారు . ప్రారంభించిన రోజు నుంచి నేటి వరకు ఉద్యాన ఉత్పత్తుల సేకరణ శీతల గిడ్డంగి కేంద్రం నిరుపయోగం పడి ఉన్నట్లు తెలుస్తుంది. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఉద్యానవన ఉత్పత్తుల సేకరణ మరియు నిల్వ కు సంబంధించి. దాదాపు 15 లక్షల రూపాయలతో మహానంది మండల అరటి రైతుల ఉత్పత్తుల ,సేకరణ , నిల్వ కేంద్రం ఏర్పాటు చేశారు. ఎఫ్ పి ఓ వాటా 25 శాతం ప్రభుత్వ రాయితీ 75 శాతం, ఎం యు డి హెచ్ వాటా 40 శాతం ఆర్ కే యు వి 35% శీతల గిడ్డంగుని ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా అరటి పండించే రైతులతో ఒక కమిటీని కూడా వేశారు. వీటిపై తనిఖీ బృందంలో భాగంగా జిల్లా నీటి సూక్ష్మ సాగు అధికారిని ఉమాదేవి నాగరాజు లను నియమించారు . అన్ని బాగానే ఉన్నా అల్లుని నోట్లో శని అన్నట్లు ఎంతమంది రైతులు అరటిపంటను కోత కోసిన తర్వాత నిల్వ చేస్తున్నారు, ఎందుకు చేయలేకపోతున్నారు, అరటి రైతుకు కనీసం మద్దతు ధర లభిస్తుందా, లభించని సమయంలో శీతల గిడ్డంగిలో నిలువ చేసుకోవడానికి అవకాశం ఉందా లేదా అనేది తేలాల్సి ఉంది. లక్షల రూపాయలతో నిర్మించిన శీతల గడ్డంగి అరటి రైతులకు వరప్రసాదంగా మారుతుంది అనే ఆశలు అడియాశలు అయ్యాయా, లేక రైతులే అరటి ఉత్పత్తులను దళారుల చేతిలో విధి లేని పరిస్థితులలో పెట్టి విన్న కుండి పోయారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి. - ఏడిఆర్ జాన్సన్.

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 22:

రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని అప్పుడే అధిక దిగుబడులు సాధ్యమవుతాయని నంద్యాల ఆర్ ఏ ఆర్ ఎస్ అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ ఏడిఆర్ జాన్సన్ బుధవారం పేర్కొన్నారు. మండలంలోని బొల్లవరం గ్రామంలో పొలం బడిలో భాగంగా రబీ సీజన్ లో వేసిన వరి పంటను పరిశీలించారు. అనంతరం ఆయన రైతులతో మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో పచ్చి రోడ్డ సాగు చేయాలన్నారు. దీనిని దమ్ము చేసిన అనంతరం వరి నాటు వేసే ముందు భూమిలో ఫొటోస్, యూరియా, భాస్వరం వేయాలన్నారు. నాటు వేసిన 30 రోజులకు యూరియా, పొటాష్ పై పాటుగా వేయాలన్నారు. పొట్ట దశలో మరోసారి యూరియా మరియు ఫొటోస్ పై పాటుగా వేయాలని భాస్వరాన్ని అధిక శాతం పై పాటుగా వేస్తే మొక్కలు తీసుకోవని అది భూమిలోనే ఉండిపోతుంది అని దానివల్ల రైతులకు నష్టం తప్ప లాభం లేదన్నారు. ఇవే పద్ధతులు రబీ సీజన్లో పాటించాలన్నారు. ప్రస్తుతం పరిశీలించిన వరి పొలంలో బాస్పర శాతం అధిక మొత్తములో పేరుకు పోయిందన్నారు. దీనివల్ల వేర్లు నల్లబడి ఎదుగుదల నిలిచిపోతుందన్నారు. అగ్గి మచ్చ తెగులు వల్ల ఆకులు గిడస భారీ పోతున్నాయని దీనికి తెగుళ్ల మందు పిచికారి చేయాలన్నారు. లద్దె పురుగు ఆకుముడుత పురుగు ఉన్నాయని గుళికలతో పాటు పురుగు మందులను వాడాలని సూచించారు. వీటన్నిటితోపాటు జింకు లోపం కూడా ఉందని జింకు సల్ఫేట్ ను మొదటనే నాటు వేసే ముందే భూమిలో వేసి ఉండాల్సింది అన్నారు. మార్కెట్లో లభిస్తున్న జింకు పిచికారి చేయాలన్నారు. అనంతరం పొలంలో నిలువ ఉన్న నీటితోపాటు వ్యవసాయ బావిలోని నీటిని కూడా పరీక్షించారు. పొలంలో నీటిని పరిశీలించగా ఉప్పు శాతం అధికంగా ఉందన్నారు. ఎడాపెడా పాస్పేట్ వెదజల్లడం వల్ల భూమిలో ఉప్పు శాతం పెరిగిపోయింది అన్నారు ఈ కార్యక్రమంలో ఏడిఏ రాజశేఖర్ శాస్త్రవేత్తలు రవికుమార్, జయలక్ష్మి, చైతన్య, మండల వ్యవసాయ శాఖ అధికారి నాగేశ్వర్ రెడ్డి ఏఈఓ శ్రీనివాసరెడ్డి, వి ఏ ఏ చంద్రశేఖర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

రోడ్లు , డ్రైనేజీ నిర్మాణంలో నాణ్యతలో రాజీ పడకుండా నిర్మించండి.

-నంద్యాల పట్టణంలో సిసి రోడ్లకు , డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పట్టణాలలో , గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని 37 వార్డు నందమూరి నగర్ మరియు 38 వార్డు వైయస్సార్ నగర్ లో నూతనంగా నిర్మించబోయే సీసీ రోడ్లను మరియు డ్రైనేజీలను టెంకాయ కొట్టి వాటిని ప్రారంభించడం జరిగింది మరియు అక్కడ ఉన్నటువంటి ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో పట్టణాలలో గాని గ్రామాలలో గాని అభివృద్ధి అన్నది కనిపించలేదన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాకనే పట్టణాలకు , గ్రామాలకు మహర్దశ వచ్చిందని రానున్న రోజుల్లో మరిన్ని నిధులు తీసుకొస్తామని మంత్రి ఫరూక్ తెలిపారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీపడేదే లేదని నాణ్యతమైన నిర్మాణం జరగాలని కాంట్రాక్టర్లకు తెలియజేసిన, అనంతరం ప్రజలు నుంచి తెలుసుకున్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. నూతన రోడ్లు రావడంతో నందమూరి నగర్ ప్రజలు మరియు వైయస్సార్ నగర్ ప్రజలు మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ , మున్సిపల్ చైర్పర్సన్ మాబునిసా , దేరెడ్డి శివనాగిరెడ్డి , తాటికొండ మహేష్ , మరాఠీ సూరి , నందం బాబురావు , గిరినాథ్ సెంటర్ నాగేశ్వరరావు , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు , మిద్దె చిన్న ఉసేని , మండ్ల గురప్ప , కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున , జైనాబి , శ్రీదేవి , మహబూబ్ వలి , మామిడి నాగరాజు కుమార్ , మాజీ కౌన్సిలర్ మామిడి ఉషారాణి , తాటికొండ బుగ్గ రాముడు , హిమమ్ హుస్సేన్,వడ్డే నాగేంద్ర, ఉమాకాంతయ్య, బాబు రావు, ఖలీల్, కసిరెడ్డి ప్రసాద్ రెడ్డి, రమణ, కోటి, రాఘవేంద్ర , సౌభాగ్య వతి, పాస్టర్ సురేష్ కుమార్, కరుణామయ స్కూల్ కరస్పాండెంట్ దండే దస్తగిరి , దండే నరేష్ , ఇజ్రాయిల్ పాస్టర్, పాల్ జోసెఫ్ పాస్టర్ , ఉప్పరి సురేష్ కుమార్, షేక్ మున్న, బద్రిశెట్టి రవి, వేణు మరియు మున్సిపల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ కాలమాన పట్టిక విడుదల చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22: నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జీ. నూర్ మోహిద్దీన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ కాలమాన పట్టిక ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాటలాడుతు ఉర్దూ లోకం లో మన పూర్వీకుల ను ప్రస్తుత సమాజానికి పరిచయం చేయడానికి అసోసియేషన్ నాయకుల చిత్రపటాలకు బదులు అంతర్జాతీయ కవి, "సారె జహన్ సె అచ్ఛా హిందుస్తాన్ హమారర" గీత రచయిత అల్లామ ఇక్బాల్ ఫోటో ను తమ అసోసియేషన్ కాలమాన పట్టిక లో ప్రచురించి, జిల్లా లోని ప్రతి ఉర్దూ పాఠశాల కు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు..ఉర్దూ భాష అభివృద్ధి కి, ఉర్దూ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అసోసియేషన్ నాయకులు చేస్తున్న కృషి ని అభినందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఉర్దూ రేంజ్, ఇమాముల సంఘం జిల్లా అధ్యక్షులు హఫీజ్ ఆంజద్ బాష సిద్ధికి అసోసియేషన్ రాష్ట్ర జిల్లా నాయకులు, సి. ఫజ్లూర్ రహమాన్, అంజద్ షరీఫ్, ఎండి. ఇబ్రహీం, షమీమ్ భాను, హిల్డా, జమాల్ బాష, తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి లో తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలి

ఏ రమేష్ బాబు. యూనియన్ కార్యదర్శి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:

ఎల్ఐసి యాజమాన్యం ప్రకటించిన మేరకే భర్తీ చేయని 2,700 మంది అసిస్టెంట్ల ఖాళీగా ఉన్నాయని, క్లాస్ 4 నూతన నియామకాలు చాలాకాలంగా జరగడంలేదని, తక్షణం ఈ క్యాడర్లలో రిక్రూట్మెంట్ చేపట్టాలని ఎల్ఐసి ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎ. రమేష్ బాబు డిమాండ్ చేశారు. అధ్యక్షుడు వి.ఆర్.ఎస్ .శుక్ల ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపుమేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో ఏ రమేష్ బాబు మాట్లాడుతూ.. గత రెండు సంవత్సరాల్లోనే, 5,400 మంది సిబ్బంది సంఖ్య తగ్గిందని, రాబోయే రెండు మూడు సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది రిటైర్ అవుతారని అన్నారు. ఈ నేపథ్యంలో క్లాస్ 3,4 కేడర్లలో తక్షణమే రిక్రూట్మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసి లో 86% మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐఐఇఎ) ప్రాతినిధ్యం వహిస్తోందని, అంతర్జాతీయ కార్మిక సంఘం నిబంధనల మేరకు తమ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో, రాబోయే కాలంలో నూతన నియామకాల కోసం, తమ సంఘానికి గుర్తింపు కోసం సమ్మెకైనా సిద్ధమని అన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో యూనియన్ నాయకులు వి. ఎస్ .ఆర్ .శుక్లావ. డి హరి ప్రియ, ఏ భువనేంద్ర, పి .సి. రామకృష్ణుడు. కే గోపాల్, శేషగిరిరావు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

జనవరి 22 న మైక్రోఫోన్ సృష్టికర్త శ్రీ డేవిడ్ ఎడ్వర్డ్ హ్యూస్ వర్ధంతి.

ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 22:

డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మైక్రోఫోన్ సృష్టికర్త డేవిడ్ ఎడ్వర్డ్ హ్యూస్ వర్ధంతి స్వాతంత్ర్య సమర యోధుడు, ఆంధ్రప్రదేశ్ శాసనసభకు మొదటి శాసన సభాధిపతి అయ్యదేవర కాళేశ్వరరావు జయంతి మరియు శ్రీ గిడుగు వెంకట రామమూర్తి వర్ధంతుల సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారిని స్మరించుకున్నారు.

ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి మాట్లాడుతూ..

మన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

1) ఎడ్వర్డ్ హ్యూస్ 1831 మే 16 జన్మించాడు.

ఆయన ఒక ప్రయోగాత్మక భౌతిక శాస్త్రవేత్త. ఆయన విద్యుత్తు మరియు విద్యుత్ సంకేతాలు వంటి రంగాలలో కృషిచేశాడు. ఆయన మైక్రోఫోన్ ను కనుగొన్నాడు. థామస్ అల్వా ఎడిసన్

కనుగొన్న కార్బన్ మైక్రోఫోన్ ట్రాన్సిమిటర్ కు మార్పులు చేసి సరికొత్త మైక్రోఫోన్ కనుగొన్నాడు. అలాగే హ్యూస్ గారు మైక్రోఫోన్ మరియు టెలిప్రింటర్, రేడియో, క్రిస్టల్ రేడియో వంటివి ఆవిష్కరణలు చేశాడు.ఇలాంటి మహనీయులను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

2).తెలుగులో వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి గారు శ్రీకాకులం జిల్లాలో ఆగష్టు 29, 1863 జన్మించారు.గ్రాంధికభాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుకభాషలోకి తీసుకు వచ్చి, నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్నీ, వీలునూ తెలియజెప్పిన మహనీయుడు. ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడు. బహుభాషా శాస్త్రవేత్త, చరిత్రకారుడు,సంఘసంస్కర్త. శిష్టజన వ్యవహారికభాషను గ్రంథరచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషిచేసిన అచ్చతెలుగు చిచ్చర పిడుగు గిడుగు. గిడుగు ఉద్యమంవల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారికభాషలో సాగి, అందరికీ అందుబాటులోకి వచ్చింది. గిడుగు రామ్మూర్తి జయంతి ఆగష్టు 29 ని "తెలుగు భాషా దినోత్సవం"గా జరుపుకుంటున్నాము. ఈయన 22-1-1940 లో స్వర్గస్తులైనారు. ఇలాంటి మహానుభావులను అనుసరించి వారి ఆశయాలను కొనసాగించాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.

నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షులుగా డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి

-ఈనెల 25వ తేదీన గురు రాజా స్కూల్ మైదానంలో దివ్యాంగుల క్రీడా పోటీలు.

ఆంధ్ర ప్రగతి నంద్యాలజనవరి 22:

బుధవారం నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నంద్యాల పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షులుగా శ్రీ గురు రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. డాక్టర్ దస్తగిరి రెడ్డి సంఘం గౌరవాధ్యక్షులుగా వ్యవహరించడానికి అంగీకరించినందుకు సంఘం కార్యవర్గం ధన్యవాదాలు తెలియ చేసింది. డాక్టర్ దస్తగిరి రెడ్డి దివ్యాంగుల క్రీడలు, సంక్షేమానికి తమ వంతు సహకారం ఇస్తామని తెలిపారు.ఈనెల 25వ తేదీ శనివారం ఎన్జీవోస్ కాలనీలోని శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం స్కూల్ మైదానంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, 100, 200,400 ,800, 1500 మీటర్ల పరుగు పందెం, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్, డిస్కస్, జావలిన్, త్రో బాల్ అంశాలలో శారీరక, మానసిక, కంటిచూపు, మరుగుజ్జు దివ్యాంగులకు వివిధ వైకల్య క్యాటగిరిలలో క్రీడలు నిర్వహించి , ఈనెల 30వ తేదీ గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల తరఫున పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ,ఎం.వీ.వి.రమణయ్య ప్రకటించారు. ఆసక్తిగల దివ్యాంగ క్రీడాకారులు శనివారం ఉదయం 10 గంటలకు పోటీలు నిర్వహించే స్థలానికి చేరుకోవాలని కోరారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభుత్వ
తెలుగు దినపత్రిక

కేరళలో భారీగా స్పిరిట్ స్వాధీనం

ఇద్దరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

తిరువనంతపురం,జనవరి22: కేరళ మలప్పురంలోని కోలప్పురంలో భారీగా స్పిరిట్ పట్టుకున్నారు. 20,000 లీటర్ల స్పిరిట్ స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. పాలక్కాడ్ జిల్లా పోలీసు చీఫ్ డ్యాన్స్ స్క్వాడ్, తిరురంగడి పోలీసులు సంయుక్తంగా స్పిరిట్‌ను అరెస్టు చేసినట్లు సమాచారం. కర్ణాటక నుండి ఎర్నాకుళం వరకు స్పిరిట్‌ను అదుపులోకి తీసుకున్నారు. పాలక్కాడ్ నుండి ఒక పోలీసు బృందం లారీని వెంబడించి, స్పిరిట్‌ను కోలప్పురం వద్ద స్వాధీనం చేసుకున్నారు. స్పిరిట్‌ను డబ్బాల్లో తరలిస్తున్నారు. స్పిరిట్ పై చెత్త సంచులు, టార్పాలిన్‌తో కప్పబడి ఉంది. ఈ సంఘటనలో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తమిళనాడులోని మీనాక్షిపురంకు చెందిన మోయితీన్, పొల్లాచ్చికి చెందిన అన్పళకన్‌లను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుగుతోంది.

ఆర్జీకర్ కేసులో అందరి వాదనలు వింటాం

బెంగాల్ సర్కార్ పిటిషన్‌పై సిల్దా కోర్టు వెల్లడి

కేసును సోమవారానికి వాయిదా

కోల్‌కతా,జనవరి22:ఆర్జీకర్ ఘటనలో దోషి సంజయ్‌రాయ్‌కు మరణశిక్ష విధించాలంటూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించిన క్రమంలో.. అందరి వాదనలు విన్న తర్వాతే ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీల్‌ను పరిగణలోకి తీసుకుంటామని న్యాయస్థానం తెలిపింది. దోషి సంజయ్ రాయ్, సీబీఐ, మృతురాలి కుటుంబ సభ్యుల వాదనలు విన్న తర్వాత ఆ పిటిషన్‌ను స్వీకరిస్తామని స్పష్టం చేసింది. ఈ కేసుపై సోమవారం విచారణ జరుపుతామని తెలిపింది.కాగా, ఈ కేసులో నిందితుడికి సియాల్దా కోర్టు విధించిన శిక్ష సరిపోదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం హైకోర్టులో అప్పీల్ దాఖలు చేయడాన్ని సీబీఐ వ్యతిరేకించింది. కేసును విచారించిన సంస్థగా శిక్ష విషయంలో న్యాయస్థానాన్ని ఆశ్రయించే హక్కు తమకు మాత్రమే ఉందని.. ఇందులో జోక్యం చేసుకొనే అధికారం ప్రభుత్వానికి లేదని పేర్కొంది. గతఏడాది ఆగస్టు 9వ తేదీ రాత్రి ఆర్జీకర్ ఆసుపత్రిలో వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన కేసుపై ఇటీవల విచారణ జరిపిన కోల్‌కతాలోని సియాల్దా కోర్టు నిందితుడు సంజయ్‌రాయ్‌కు జీవితఖైదు విధించింది. అలాగే బాధిత కుటుంబానికి రూ.17 లక్షల పరిహారం చెల్లించాలని బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఘటన అరుదైన కేసు కేటగిరీలోకి రాదని వ్యాఖ్యానించింది. మరణశిక్ష విధించకపోవడానికి ఇదే కారణమని వివరించింది. దీనిపై పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందిస్తూ.. ఈ తీర్పుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ బెంగాల్ సర్కారు మంగళవారం కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది.

యూజర్లకు ఎయిర్‌టెల్ షాక్

రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి డేటా తొలగింపు



న్యూఢిల్లీ,:**జనవరి 22: (రిపబ్లిక్ న్యూస్)**ప్రముఖ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ యూజర్లకు షాకిచ్చింది. ఇప్పటికే అందిస్తున్న రెండు రీఛార్జి ఎ÷-లాన్లపై ఇచ్చే డేటాను తొలగించింది. వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ప్లాన్లు తీసుకురావాలని టెలికాం కంపెనీలకు ట్రాయ్ ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌టెల్ రూ.509 ఎ÷-లాన్ 84 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రీఛార్జితో అన్‌లిమిటెడ్ వాయిస్‌కాల్స్, 900 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఇక రూ.1,999 రీఛార్జి ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్సెమ్మెస్‌లు లభిస్తాయి. ఈ ప్లాన్ 365 రోజుల వ్యాలిడిటీతో వస్తోంది. ఈ రెండు రీఛార్జి ప్లాన్లపై ఇంతకు ముందు డేటా కూడా అందించేది. తాజాగా ఆ సదుపాయాన్ని తొలగించింది. త్వరలోనే జియో కూడా అదే బాటలో పయనించే అవకాశం ఉందని తెలుస్తోంది. అది అందిస్తున్న రూ.479, రూ.1999 ఎ÷-లాన్లపై డేటా తొలగించే అవకాశం ఉందని ఓ టిప్‌స్టర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు అన్ని టెలికాం కంపెనీలు వాయిస్, ఎస్సెమ్మెస్‌తో పాటు డేటా కలగలిపిన ఎ÷-లాన్‌లు అందిస్తున్నాయి. ఇంటర్నెట్ అవసరం లేకపోయినా తప్పనిసరి పరిస్థితుల్లో రీఛార్జి చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాయిస్, ఎస్సెమ్మెస్‌ల కోసం ప్రత్యేకంగా రీఛార్జి ఎ÷-లాన్లు తీసుకురావాలని ఆయా కంపెనీలను టెలికాం నియంత్రణ సంస్థ (ట్రాయ్) తాజాగా ఆదేశించింది. స్పెషల్ టారిఫ్ వోచర్లు తీసుకురావాలంటూ సూచించింది. ఈ నేపథ్యంలో ఎయిర్‌టెల్ తన రెండు రీఛార్జి ఎ÷-లాన్లలో డేటాను తొలగించింది. త్వరలో జియో కూడా ఇదే బాటలో పయనించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

హాజరైన జలవనరుల అభివృద్ధి మాజీ చైర్మన్ ప్రకాశ్

హైదరాబాద్,
,జనవరి 22: ఆంధ్ర ప్రగతి: కాళేశ్వరం కమిషన్ విచారణ కొనసాగుతోంది. దీనిలో భాగంగా రాష్ట్ర జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్‌ను కమిషన్ ప్రశ్నించింది. కమిషన్‌కు మద్దతు ఇచ్చేందుకు అఫిడవిట్ సమర్పించినట్లు వి.ప్రకాశ్ తెలిపారు. ఎవరి మద్దతూ అవసరం లేదని కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ ఆయనకు బదులిచ్చారు. రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా పని చేస్తామని చెప్పారు. తమ ముందు ఎవరూ రాజకీయ ఉపన్యాసాలు చేయవద్దన్నారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినట్లు ప్రకాశ్ తెలిపారు. స్థిరీకరణకూ ఎక్కువ నీరు అవసరం కాబట్టి చేపట్టారన్నారు. మేడిగడ్డ వద్ద ఆనకట్ట వద్దని ఇంజినీర్ల కమిటీ చెప్పింది కదా అని కమిషన్ ప్రశ్నించింది. విశ్రాంత ఇంజినీర్ల కమిటీ అలా చెప్పలేదని ప్రకాశ్ పేర్కొన్నారు. బొగ్గు గనుల వద్ద సొరంగాలు వద్దన్న సిఫారసును ప్రభుత్వం గౌరవించిందని చెప్పారు. నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకునే కాళేశ్వరం నిర్మించారన్నారు.

రాజధాని అమరావతికి హడ్కో రుణం

రూ.11వేల కోట్లు విడుదల చేసిన సంస్థ

ముంబై బోర్డు సమావేశంలో నిర్ణయం

మున్సిపల్ మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి,జనవరి22: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాజధాని నిర్మాణానికి రూ.11 వేల కోట్లు విడుదల చేయాలని హుడ్కో నిర్ణయించింది. ఈ మేరకు ముంబైలో జరిగిన హడ్కో బోర్డు సమావేశంలో నిర్ణయించినట్లు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ స్పష్టం చేశారు. రాజధాని అమరావతి నిర్మాణానికి హడ్కో ద్వారా రూ.11 వేల కోట్ల రుణం కోసం తమ ప్రభుత్వం సంప్రదింపులు జరిపిందని ఆయన గుర్తు చేశారు. ఈ సంప్రదింపులతో హడ్కో సానుకూలంగా స్పందించిందన్నారు. ఈ హడ్కో నిర్ణయంతో రాజధాని అమరావతి పనులు వేగవంతమవుతాయని ఆయన స్పష్టం చేశారు. తేదాది మే, జూన్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కూటమికి ఆంధ్రప్రదేశ్ ఓటరు పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. దీంతో గత ఐదేళ్లుగా.. అంటే 2019 నుంచి 2024 మే మాసం వరకు వైసీపీ పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో..

ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది. అలాంటి వేళ.. 2024 ఎన్నికల్లో రాష్ట్ర ఓటర్లు స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అంతేకాదు.. రాజధాని అమరావతితోపాటు రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి తాము సైతం సహాయ సహకారాలు అందిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో బీజేపీ అగ్రనేతలు, ప్రధాని మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సైతం ప్రకటించిన విషయం విధితమే. క కేంద్రంలో ఎన్డీయే సర్కార్, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరడంతో.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టింది. కేంద్ర బడ్జెట్‌లో సైతం అమరావతి నిర్మాణానికి నిధులు సైతం కేటాయిస్తోంది. ఇక దేశీ, విదేశీ సంస్థలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నాయి. మరోవైపు రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు నాయుడుతోపాటు ఆయన కేబినెట్ సహచరులు దావోస్‌లో పర్యటిస్తున్నారు.ఇంకోవైపు గత ఐదేళ్లలో రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు జరగలేదు. సరికద.. ఉన్న పరిశ్రమ అమర రాజా సైతం పక్క రాష్ట్రానికి తరలిపోయింది. అలాగే లూలు సంస్థ సైతం గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖత వ్యక్తం చేయలేదు. కానీ చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తిరిన అనంతరం విశాఖ, తిరుపతి, విజయవాడలల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ సానుకూలంగా స్పందించింది. అలాంటి వేళ.. రాజధాని నిర్మాణానికి హుడ్కో నిధులు కేటాయించడం వల్ల.. ఆ ప్రాంతం మరింత త్వరితగతిన అభివృద్ధి చెందుతోందని అక్కడి వాసులు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

దావోస్‌లో ఒకే వేదికపై ముగ్గురు సిఎంలు

చంద్రబాబు, రేవంత్, ఫడ్నవీస్‌ల కలయిక

దావోస్,,జనవరి 22: ఆంధ్ర ప్రగతి:
దావోస్‌లో జరిగిన కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ పాల్గొన్నారు. దేశం ఒక యూనిట్‌గా పెట్టుబడులు రాబట్టేలా కేంద్ర వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా 3 రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. కంట్రీ స్ట్రాటజిక్ డైలాగ్ సమావేశంలో పాల్గొన్నారు. గ్రీన్ ఎనర్జీ, ఏఐ, రక్షణ రంగంలో పెట్టుబడులకు సంబంధించిన అంశాలు సమావేశంలో చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దావోస్ లో మూడో రోజు పర్యటిస్తున్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో బుధవారం వివిధ రంగాల పారిశ్రామికవేత్తలతో చంద్రబాబు ముఖాముఖి సమావేశాలు నిర్వహించారు. అలాగే యునీలీవర్, డీపీ వరల్డ్ గ్రూపు, పెట్రోలియం నేషనల్ బెర్హాద్ (పెట్రోనాస్), గూగుల్ క్లౌడ్, పెప్సీకో, ఆస్టా జెనెకా సంస్థల అధిపతులు, బిల్ గేట్స్, వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ ప్రతినిధితోనూ సీఎం చంద్రబాబు చర్చలు జరపనున్నారు. తర్వాత దావోస్ సమావేశాల్లో గ్రీన్‌కోతో ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. ప్రకృతి వ్యవసాయం, హ్యూమన్ మిషన్ కొలాబ్రేషన్, గ్రీన్ హైడ్రోజన్ ? పునరుత్పాదక విద్యుత్ వంటి అంశాలపై రౌండ్ టేబుల్ సమావేశాలకు చంద్రబాబు హాజరవుతారు. ఈ సందర్భంగా ఏపీలో పెట్టుబడులకు వున్న అవకాశాలను వారికి ముఖ్యమంత్రి వివరించనున్నారు.

వై.యస్.ఆర్ నగర్ నందు రోడ్లు మరియు డ్రైన్స్ భూమి పూజ కార్యక్రమం

న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్. -రాష్ట్ర యువ నాయకుడు ఎన్ ఎం డి ఫయాజ్.

-వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు ఆధ్వర్యంలో..

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 22:
నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రోడ్లు మరియు డ్రైన్స్ భూమి పూజ సందర్భంగా మంత్రి వర్యులు ఎన్ఎండి ఫరూక్ పర్యటించారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం అధికారం ఏర్పడిన 6నెలల లోపే దాదాపు రెండున్నర కోటి రూపాయలతో వై.యస్.ఆర్ నగర్,

నందమూరి నగర్ నందు రోడ్లు మరియు డ్రైన్స్ ప్రారంభించడం జరిగింది అని ఆయన అన్నారు. అంతేకాక 5సంవత్సరాల ప్రభుత్వ పదవి కాలంలో వై.యస్.ఆర్ నగర్,నందమూరి నగర్ నందు రోడ్లు మరియు డ్రైన్స్ పూర్తిచేసే బాధ్యత తెలుగుదేశం

పార్టీది అని ఆయన సభా ముఖంగా తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి తాటికొండ బుగ్గ రాముడు, మహేష్ బాబు, ప్రముఖ సీనియర్ న్యాయవాది మాజీ జిల్లా టిడిపి లీగల్ జిల్లా అధ్యక్షులు నందము బాబురావు,వడ్డే నాగేంద్ర,హిమమ్ హుస్సేన్,రమణ,చరణ్,శివ,హోజీ వలి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ట్రంప్ చర్యలపై భారత్ నిశిత పరిశీలన

,జనవరి 22: ఆంధ్ర ప్రగతి:అగ్రరాజ్యం అమెరికా 47వ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ముఖ్యంగా యూఎస్‌లో నివసిస్తున్న వివిధ దేశాలకు చెందిన అక్రమ వలసదారులపై కఠిన వైఖరిని అవలంబిస్తున్నారు. ఆయా దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అధిక పన్ను విధిస్తున్నారు. తద్వారా వలసలను తగ్గించొచ్చని అధ్యక్షుడు భావిస్తున్నారు. నేపథ్యంలో ట్రంప్ చర్యలతో భారత్ ఆచుతూచి నిర్ణయాలు తీసుకుంటోంది. అగ్రరాజ్యంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ వస్తోన్న దౌత్య, ఆర్థిక, వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడంపై దృష్టి సారించింది. వాటిపై ఎలాంటి దుష్ప్రభావం పడకుండా జాగ్రత్త పడుతోంది. ట్రంప్ పాలనకు సహకరించేలా నిర్ణయాలు తీసుకుంటోంది. ఇందులో భాగంగానే అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న తమ పౌరులను స్వదేశానికి రప్పించేందుకు భారత్ యోచిస్తున్నట్లు సమాచారం. సరైన పత్రాలు లేకుండా దాదాపు 18,000 మంది భారతీయులు అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు కేంద్రం గుర్తించింది. అయితే, వాస్తవానికి ఆ సంఖ్య మరింత ఎక్కువ కూడా ఉండొచ్చని అంచనా. తాజాగా కొత్త అధ్యక్షుడు ట్రంప్ తీసుకుంటున్న

నిర్ణయాల నేపథ్యంలో వాళ్లందరినీ వెనక్కి పిలిపించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. దీనికోసం ఓ సమగ్ర ప్రణాళికను రూపొందించబోతోందని పేర్కొన్నారు.
కాగా, ఎన్నికల ప్రచారంలో అక్రమ వలసదారులపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అక్రమ వలసదారులను ర్యాడికల్స్, టెర్రరిస్టులుగా అభివర్ణించారు. అలాంటి వాళ్లు అమెరికా గడ్డపై నివసించేందుకు ఏమాత్రం అర్హులు కాదని వ్యాఖ్యానించారు. తాను అధికారంలోకి వచ్చిన వెంటనే వలసలపై ఉక్కుపాదం మోపుతానని ప్రకటించారు. అందుకు అనుగుణంగానే బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఆచరణలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే జన్మతః పౌరసత్వ హక్కును కూడా రద్దు చేశారు. అమెరికా పౌరులకు పుట్టిన వారికే కాకుండా.. వలస వచ్చిన వారికి అమెరికా గడ్డపై పిల్లలు పుడితే.. ఆ చిన్నారులకు సహజంగా అమెరికా పౌరసత్వం లభిస్తుంది. 1868లో చేసిన 14వ రాజ్యాంగ సవరణ ప్రకారం అప్పటి నుంచి ఈ జన్మతః పౌరసత్వ విధానం కొనసాగుతున్నది. అయితే, దీన్ని రద్దు చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ జారీ చేశారు. 'అక్రమ వలసదారులకు, తాత్కాలిక వీసాపై అమెరికాకు వచ్చిన వారికి పుట్టే పిల్లలకు లభించే జన్మతః పౌరసత్వాన్ని మా ఫెడరల్ ప్రభుత్వం గుర్తించబోదు' అని ట్రంప్ ప్రకటించారు.ఈ నిర్ణయంతో లక్షలాది మంది భారతీయులపై తీవ్ర ప్రభావం చూపించనున్నట్టు నిపుణులు చెప్తున్నారు. ఇక ట్రంప్ చర్యల నేపథ్యంలో అప్రమత్తమైన భారత ప్రభుత్వం భారతీయులను తిరిగి వెనక్కి రప్పించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక

ఆప్ మధ్యతరగతి మేనిఫెస్టో

న్యూఢిల్లీ : ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ దేశంలోని మధ్య తరగతి ప్రజల కోసం ఏడు సూత్రాల 'మేనిఫెస్టో'ను బుధవారం ప్రకటించారు. వారిని వరుస ప్రభుత్వాలు అలక్షం చేశాయని, వారు 'పన్ను ఉగ్రవాదం' బాధితులు అని ఆయన ఆరోపించారు. మధ్య తరగతి భారతీయ ఆర్థిక వ్యవస్థకు అసలైన 'సూపర్ పవర్' అని, కానీ వారు సుదీర్ఘ కాలంగా అలక్ష్యానికి గురయ్యారని, వారిని పన్ను వసూలు కోసం దోపిడి చేశారని కేజ్రీవాల్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. మధ్య తరగతివారం ఆందోళనలను పరిహరించడం లక్షంగా ఏడు సూత్రాల ప్రణాళికను కేజ్రీవాల్ ప్రకటించారు. విద్యా బడ్జెట్‌ను ప్రస్తుత రెండు శాతం నుంచి పది శాతానికి పెంచడం, ప్రైవేట్ పాఠశాలల ఫీజులకు గరిష్ఠ పరిమితి విధించడం ఆ డిమాండ్లలో ఉన్నాయి. నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులో ఉండేందుకు ఉన్నత విద్య కోసం సబ్సిడీలను, ఉపకార వేతనాలను కూడా ఆయన ప్రతిపాదించారు.ఆరోగ్య సేవల వ్యయం పెంచవలసిన అవసరం ఉందని ఆప్ చీఫ్ స్పష్టం చేస్తూ, ఆరోగ్య బీమా ప్రీమియంలపై పన్నులు తొలగించడంతో పాటు జిడిపిలో పది శాతం పెరుగుదలను సూచించారు. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని కూడా కేజ్రీవాల్ పిలుపు ఇచ్చారు. అవి మధ్య తరగతిపై భారీగా

ఆర్థిక భారం మోపుతున్నాయని ఆయన తెలిపారు. నిత్యావసర వస్తువులపై జిఎస్‌టిని తొలగించాలన్నది ఆప్ మరొక డిమాండ్. ఆ జిఎస్‌టి మధ్య తరగతి కుటుంబాలకు నష్టం కలిగిస్తోందని ఆయన అన్నారు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వృద్ధులకు ఉచిత ఆరోగ్య సేవలు సహా పటిష్ఠమైన రిటైర్‌మెంట్ ప్లాన్లు మరిన్ని ఉండాలని కూడా ఆయన సూచించారు.ఇటీవలి సంవత్సరాల్లో నిలిపివేసిన వృద్ధులకు రైలు చార్జీల్లో 50 శాతం రాయితీని పునరుద్ధరించాలని కూడా కేజ్రీవాల్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్యం నాటి నుంచి మధ్య తరగతిని 'బానిస మనస్తత్వం' స్థాయికి కుదించినందుకు రాజకీయ పార్టీలను ఆయన విమర్శించారు. ఆప్ ఎంపిలు రానున్న పార్లమెంట్ సమావేశాల్లో మధ్య తరగతి వారి వాణిని వినిపించగలరని కేజ్రీవాల్ తెలియజేశారు. ఢిల్లీ శాసనసభ ఎన్నికలకు కొన్ని వారాల ముందు కేజ్రీవాల్ ఈ ప్రకటన చేశారు. ఎన్నికలు ఫిబ్రవరి 5న జరగనుండగా ఫలితాలు 8న వెలువడుతాయి. 2020లో 70 అసెంబ్లీ సీట్లకు 62 కైవసం చేసుకున్న ఆప్ వరుసగా మూడవ విడత అధికారాన్ని ఆశిస్తోంది.

కేంద్రానికి ఏడు డిమాండ్లు

మీడియా సమావేశంలో ఏడు డిమాండ్లను కేంద్ర ముందు కేజ్రీవాల్ ఉంచారు. ఎడ్యుకేషన్ బడ్జెట్‌ను 2 శాతం నుంచి 10 శాతానికి పెంచాలని, పీవీటీ స్కూళ్లను కూడా ఇందులో చేర్చాలని అన్నారు. ఉన్నత విద్యకు కేంద్రం సబ్సిడీలు, స్కాలర్‌షిప్‌లు ఇవ్వాలన్నారు. హెల్త్ బడ్జెట్ 10 శాతానికి తగ్గించాలని, ఆరోగ్య బీమా నుంచి పన్ను తొలగించాలని డిమాండ్ చేశారు. ఆదాయం పన్ను మినహాయింపు పరిమితిని రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలన్నారు. నిత్యావసరాలపై జీఎస్‌టీ తొలగించాలి. సీనియర్ సిటిజన్లకు రోబస్ట్ రిటైర్‌మెంట్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా ఉచిత హెల్త్ కేర్ అమలు చేయాలని అన్నారు. రైల్వే ప్రయాణాల్లో సీనియర్ సిటిజన్లకు ఇచ్చే రాయితీలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.

ఆ ఎమ్మెల్యేపై బహిష్కరణ వేటు వేసిన జేడీయూ!

పాట్నా/మణిపూర్ : మణిపూర్ రాజకీయాల్లో బుధవారం కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. బీరేన్ సింగ్ నేతృత్వంలోని బీజేపీ సర్కారుకు మిత్రపక్షం జేడీయూ షాకిచ్చింది. జేడీయూకు చెందిన ఏకైక ఎమ్మెల్యే ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్నారు. మణిపూర్ అసెంబ్లీలో ఆయన ప్రతిపక్షం వైపు కూర్చున్నారు. ఈ పరిణామం మణిపూర్ రాజకీయాల్లో కలకలం రేపింది. కేంద్రంలోని బీజేపీ సర్కారుకు కీలక మిత్రుడిగా ఉన్న జేడీయూ మద్దతు ఉపసంహరించుకోనుందా అనే అనుమానాలు రేకెత్తాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో ఏకంగా 12 ఎంపీ సీట్లు సాధించి బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ ప్రధాన మిత్రపక్షంగా మారింది. ఈ నేపథ్యంలో మణిపూర్ పరిణామం రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీసింది. కానీ జేడీయూ అధిష్ఠానం అనుమతి కూడా తీసుకోకుండా ఆ పార్టీ మణిపూర్ ఎమ్మెల్యే బీజేపీ సర్కారుకు మద్దతు ఉపసంహరించుకున్నట్లు తేలింది. దాంతో జేడీయూ హైకమాండ్ ఆ ఎమ్మెల్యేను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. కాగా 2022లో జరిగిన మణిపూర్ అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 60 స్థానాలకుగాను బీజేపీ 32 స్థానాల్లో, జేడీయూ 6 స్థానాల్లో, ఎన్‌పీపీ 5 స్థానాల్లో, ఇండిపెండెంట్‌లు 3 స్థానాల్లో విజయం సాధించాయి. ఆ తర్వాత జేడీయూకు చెందిన ఆరుగురిలో ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీ పంచన చేరారు.

దాంతో జేడీయూకు ఏకైక ఎమ్మెల్యే మిగిలాడు. బీజేపీ బలం 37కు పెరిగింది.

మద్దతు ఉపసంహరణపై జేడీయూ యూటర్న్..

ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌లో బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్టు నితీష్ కుమార్ సారథ్యంలోని జేడీయూ మణిపూర్ రాష్ట్ర విభాగం ప్రకటించడం సంచల నమైన నేపథ్యంలో ఆ పార్టీ అధినాయకత్వం స్పందించింది. ఆ వార్తల్లో ఎంతమాత్రం నిజం లేదని జేడీయూ జాతీయ ప్రతినిధి రాజీవ్ రంజన్ ప్రసాద్ వివరణ ఇచ్చారు. పార్టీ జాతీయ నాయకత్వాన్ని సంప్రదించకుండా మణిపూర్ జేడీయూ రాష్ట్ర విభాగం అధ్యక్షుడు క్షేత్రమయుం బీరేన్ సింగ్ సొంతంగా ప్రకటన చేసినట్టు చెప్పారు. బీరేన్‌సింగ్‌ను క్రమశిక్షణారాహిత్యం కింద పదవి నుంచి తొలగించినట్టు వెల్లడించారు. దీనికి కొద్ది నిమిషాలకు ముందే మణిపూర్‌లోని బీజేపీ ప్రభుత్వానికి జేడీయూ మద్దతు ఉపసంహరిం చుకున్నట్టు క్షేత్రమయుం బీరేన్ సింగ్ అధికారిక ప్రకటన విడుదల చేశారు. బీజేపీకి తమ మద్దతు ఉండదని, జేడీయూ ఏకైక ఎమ్మెల్యే అబ్దుల్ నాసిర్ ఇక నుంచి ప్రతిపక్షంలో కూర్చుంటారని తెలిపారు. మణిపూర్‌లో బీజేపీ సారథ్యంలోని కూటమిలో 2022 నుంచి జేడీయూ భాగస్వామిగా ఉంది. అప్పట్ని ఎన్నికల్లో జేడీయూ నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు గెలుపొందగా, ఆ తర్వాత ఐదుగురు ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ సారథ్యంలోని బీజేపీలో చేరిపోయారు.

కాగా, ఇటు బీహార్‌లోనూ, అటు కేంద్రంలోని ఎన్డీయేలోనూ నితీష్ కుమార్ జేడీయూ భాగస్వామిగా ఉంది. దీనికితోడు బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్నాయి. ఈ నేపథ్యంలో మణిపూర్‌లోని బీజేపీ సర్కార్‌కు జేడీయూ మద్దతు ఉపసంహరించుకుందంటూ ఆ పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు ప్రకటించడం సంచలనమైంది. దీంతో కొద్దిసేపటికే జేడీయూ అధినాయకత్వం అలాంటిదేమీ లేదంటూ వివరణ ఇచ్చుకుంది.

మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన కర్ణాటక సీఎం

ఇవాళ (బుధవారం) ఉదయం కర్ణాటకలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదాల్లో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షల చొప్పున నష్టపరిహారం అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. బుధవారం ఉదయాన్నే ఉత్తర కన్నడ, రాయ్‌చూర్ జిల్లాల్లో రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ ప్రమాదంలో 11 మంది, రాయ్‌చూర్ ప్రమాదంలో నలుగురు మరణించారు. ఈ రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారికి సరైన వైద్య సదుపాయం అందేలా చూడాలని సీఎం సిద్ధరామయ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. కాగా కర్ణాటకలో బుధవారం ఉదయం రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు జరిగాయి. ఉత్తర కన్నడ జిల్లాలోని యల్లాపుర సంతలో పండ్లు విక్రయించేందుకు కొంతమంది ట్రక్కులో వెళ్తుండగా ఆ ట్రక్కు అదుపుతప్పి లోయలో పడింది. ఈ ప్రమాదంలో 11 మంది మరణించారు. మరో 15 మంది గాయపడ్డారు. సావనూర్ – హుబ్బళి రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. రాయ్‌చూర్ జిల్లాలోని సింధనూర్‌లో మరో రోడ్డు ప్రమాదం జరిగింది. వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందారు. మరో 10 మంది గాయపడ్డారు.

పెద్ద నగరంగా మహాకుంభ్

మహాకుంభమేళా ఎలా ఉందో చూడండి..

మహా కుంభమేళాకు భక్తులు పోటెత్తుతోన్న సంగతి తెలిసిందే. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో 45 రోజులపాటు సాగే ఈ మహాకుంభ మేళాలో దాదాపు 40 కోట్ల మంది ప్రజలు పాల్గొంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. త్రివేణీ సంగమంలో స్నానాలు చేసేందుకు భక్తులు ప్రపంచం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు.

అంతరిక్షం నుంచి..

భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు యూపీ సర్కార్ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. భక్తుల కోసం ప్రత్యేక టెంట్లను ఏర్పాటు చేసింది. దీంతో మహాకుంభ్ ఓ పెద్ద నగరాన్ని తలపిస్తోంది. ఇందుకు సంబంధించి కొన్ని ఫొటోలను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ తాజాగా విడుదల చేసింది. స్పేస్ సెంటర్ నుంచి కుంభమేళా ఏరియాను ఉపగ్రహాలు తీసిన ఫొటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

పెద్ద నగరంగా మహాకుంభ్

మహాకుంభ మేళాకు సంబంధించిన ఏర్పాట్లు చేయకముందు, చేసిన తర్వాత తీసిన ఫొటోలను ఇస్రో షేర్ చేసింది. ఆ ఫొటోల్లో గతేడాది ఏప్రిల్‌లో మహాకుంభ్ ప్రాంతం మొత్తం నిర్మానుష్యంగా కనిపిస్తుంది. ఇక డిసెంబర్ 22 నాటికి పూర్తిగా నిర్మాణాలు వెలిశాయి. ఈ నెల 10న తీసిన ఫొటోల్లో ఓ పెద్ద నగరాన్ని తలపించేలా మహాకుంభ్ ప్రాంతం కనిపించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి.

భక్తుల కోసం..

జనవరి 13న ప్రారంభమైన మహా కుంభమేళా ఫిబ్రవరి 26వ తేదీ మహాశివరాత్రి సందర్భంగా ముగుస్తుంది. భక్తుల కోసం సుమారు లక్షా 60 వేల టెంట్లను, లక్షా 50 వేల టెయిలెట్లను నిర్మించారు. అంతేకాకుండా, వంద బెడ్లతో సెంట్రల్ ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. అలాగే, 25 ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను కూడా ఏర్పాటు చేశారు. ఇక కుంభమేళా ప్రాంతంలో దాదాపు 125 అంబులెన్సులు అందుబాటో ఉన్నాయి. రాయ్‌బరేలీలోని ఎయిమ్స్ వైద్యులు నిత్యం అక్కడ అందుబాటులో ఉంటారు.

58బేటీ బచావో బేటీ పఢావో' పథకం పది సంవత్సరాలు

న్యూఢిల్లీ: 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడంతో లింత వివక్షలను అధిగమించడంలో అది కీలకం అయిందని, అదే సమయంలో విద్య, తన కలల సాకారానికి అవకాశాల కల్పన బాలికకు అందుబాటులో వచ్చేలా సరైన వాతావరణాన్ని అది సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం వెల్లడించారు. బేటీ బచావో బేటీ పఢావో (బిబిబిపి) పథకాన్ని ప్రధాని 2015 జనవరి 22న హర్యానా పానిపట్‌లో ప్రారంభించారు. శిశు లింగ నిష్పత్తి (సిఎస్ఆర్) క్షీణతను అరికట్టడానికి, జీవన వలయంలో మహిళా సాధికారత సమస్యలు పరిష్కరించడానికి బిబిబిపి దోహదం చేస్తుంది. 'ఇప్పుడు మనం బేటీ బచావో బేటీ పఢావో ఉద్యమానికి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నాం. గడచిన దశాబ్దంలో అది పరివర్తనాత్మక, ప్రజల సాధికార పథకంగ మారింది. అన్ని వర్గాల ప్రజలను భాగస్వాములను చేసింది' అని మోడీ తెలిపారు. 'బేటీ బచావో బేటీ పఢావో' పథకం లింగ వివక్షలను అధిగమించడంలో కీలకం అయిందని, అదే సమయంలో బాలిక విద్య సౌకర్యం, తన కలల సాకారానికి అవకాశాలు పొందేటా సరైన వాతావరణాన్ని సృష్టించిందని ప్రధాని పేర్కొన్నారు.'ప్రజలు. వివిధ వర్గాల సేవా సంస్థలు అంకితభావంతో చేసిన కృషి ఫలితంగా 'బేటీ బచావో బేటీ పఢావో' గణనీయమైన మైలురాళ్లు సాధించింది' అని ప్రధాని మోడీ 'ఎక్స్'లో తన పోస్ట్‌లో తెలియజేశారు. 'చారిత్రకంగా స్వల్ప శిశు లింగ నిష్పత్తులు ఉన్న జిల్లాలు గణనీయంగా మెరుగుదలలను నమోదు చేశాయని, అవగాహన ప్రచారోద్యమాలు లింగ సమానత్వం ప్రాముఖ్యం భావనను పాదుకొల్పాయి' అని మోడీ తెలిపారు. 'అట్టడుగు స్థాయిలో ఈ ఉద్యమాన్ని చైతన్యభరితం చేసిన సంబంధిత వ్యక్తులు, సంస్థలను కొనియాడుతున్నాను. మన కుమార్తెల హక్కులను మనం ఇదే విధంగా కొనసాగిద్దాం

మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం

మహారాష్ట్రలో ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. పుష్పక్ ఎక్స్‌ప్రెస్ రైల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో 8 మంది ప్రయాణికులు దుర్మరణం పాలయ్యారు. పుష్పక్ రైల్లో మంటలు అంటుకోగానే ప్రయాణికులు చైన్ లాగారు. రైలు ఆగగానే ప్రాణ భయంతో ట్రాక్‌లపై పరుగులు తీశారు. అదే సమయంలో మరో ట్రాక్‌పై వచ్చిన బెంగళూరు ఎక్స్‌ప్రెస్ రైలు వారిని ఢీకొట్టింది. దాంతో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే చనిపోయారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. పరిస్థితులను బట్టి చూస్తే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నది. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు.

ఆప్ హెల్త్ స్కామ్, రూ.382 కోట్ల అవినీతి: కాంగ్రెస్

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వంపై కాంగ్రెస్ సంచలన ఆరోపణలు చేసింది. ఆప్ ప్రభుత్వం ఆరోగ్య శాఖలో రూ.382 కోట్ల స్కామ్‌కు పాల్పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ కోశాధికారి అజయ్ మాకెన్ బుధవారంనాడు ఆరోపించారు. కాగ్ 14 నివేదికల్లో ఒక నివేదిక ఆరోగ్య శాఖలో స్కామ్‌కు సంబంధించినదని అన్నారు. "అవినీతిపై పోరాటం చేస్తామని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ ఆ తర్వాత అవినీతిలో కూరుకుపోయారు. అప్పట్లో కాగ్ నివేదక ఆధారం చేసుకుని కాంగ్రెస్‌పై ఆవినీతి ఆరోపణలు చేశారు. ఈరోజు అరవింద్ కేజ్రీవాల్‌పై 14 కాగ్ నివేదికలు తీవ్ర ఆరోపణలు చేశాయి. ఇందులో రూ.382 కోట్ల హెల్త్ రిలేటెడ్ స్కామ్ జరిగినట్టు కాగ్ పేర్కొన్న నివేదక కూడా ఉంది" అని మాకెన్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. మూడు ఆసుపత్రులకు టెంటర్‌కు మించి రూ.382.52 కోట్లు వెచ్చించినట్టు కాగ్ నివేదిక చెబుతోందని, తమ అక్రమాలు ఎక్కడ బయడతాయోననే కారణంతోనే ఆ నివేదికలను అసెంబ్లీలో ప్రవేశపెట్టుకుండా నిలిపివేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఢిల్లీలో ఆసుపత్రుల నిర్మాణంలో జరిగిన జాప్యంపై మాకెన్ మాట్లాడుతూ, పదేళ్లలో మూడు ఆసుపత్రులే సిద్ధం చేశారని, అవి కూడా కాంగ్రెస్ హయాంలో ప్రారంభించినవేనని అన్నారు. ఇందిరాగాంధీ ఆసుపత్రి ఏర్పాటులో ఐదేళ్లు, బురారి ఆసుపత్రిలో ఏర్పాటులో ఆరేళ్లు, మౌలానా ఆజాద్ డెంటల్ ఆసుపత్రి విషయంలో మూడేళ్ల జాప్యం జరిగిందన్నారు. దీంతో ఇందిరాగాంధీ ఆసుపత్రి అదనంగా రూ.314 కోట్లు, బురారి ఆసుపత్రికి అదనంగా రూ.41 కోట్లు, మౌలానా ఆజాద్ డెంటల్ కాలేజీకి రూ.26 కోట్లు అదనంగా ఖర్చు చేశారన్నారు. 2016-17 నుంచి 20-21-22 వరకూ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బడ్జెట్ రూ.2,625 కోట్లు మంజూరైతే ఆ డబ్బు ఖర్చు చేయకపోవడం వల్ల నిధులు లాప్స్ అయ్యాయని, కోవిడ్ మహమ్మార సమయంలో కేంద్రం మంజూరుచేసిన నిధుల్లో 56 శాతం నిధులను ప్రజారోగ్యం, సంక్షేమానికి వినియోగించడంలో ఆప్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆసుపత్రుల్లో పడకలు, ఇతర సౌకర్యాలను కూడా కాగ్ తనిఖీ చేసిందని, సిబ్బంది కొరత ఉన్నట్టు గుర్తించిందని చెప్పారు. రాజీవ్ గాంధీ, జనక్‌పురి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో డాక్టర్ల కొరత 50 నుంచి 74 శాతం, నర్సుల కొరత 73 నుంచి 96 శాతం ఉందని అన్నారు. కాగా, 70 అసెంబ్లీ స్థానాలున్న ఢిల్లీకి ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుంది. ఫిబ్రవరి 8న ఓట్ల లెక్కింపు ఉంటుంది. 699 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు.

భార్యతో సెల్ఫీ..మూల్యం చెల్లించుకున్న మావోయిస్ట్ అగ్రనేత చలపతి



న్యూఢిల్లీ: దశాబ్దాలుగా భద్రతా బలగాలకు చిక్కకుండా ముప్పతిప్పలు పెట్టిన మావోయిస్టు అగ్రనేత, సెంట్రల్ కమిటీలో కీలక సభ్యుడు చలపతి అలియాస్ జయరాం రెడ్డి ఎట్టకేలకు ఛత్తీస్‌గఢ్-ఒడిసా సరిహద్దులో గత వారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో 20 మందికి పైగా మావోయిస్టులు హతం కావడం, ముఖ్యంగా రూ.కోటి రివార్డు ఉన్న అగ్రనేత చలపతి మరణించడంతో ఇది భద్రతా దళాల కీలక విజయమైంది. చలపతిని భద్రతా దళాలు ఎలా గుర్తించారు? అందుకు ఉపకరించిన కీలక ఆధారం ఏమిటి? చలపతి తన భార్య అరుణ అలియాస్ చైతన్య వెంకట్ రవితో సెల్ఫీ తీసుకోవడమే ఆయన కొంపముంచిందని, అందుకు మూల్యంగా ఆయన ప్రాణాలు కోల్పోయారని తెలిసింది. ఆంధ్ర ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ (ఓబీఎస్‌జడ్‌సీ) డిప్యూటీ కమాండర్‌గా అరుణ ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో 2016 మేలో మావోయిస్టులు, భద్రతా బలగాలకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ ఎన్‌కౌంటర్ తర్వాత ఒక స్మార్ట్‌ఫోన్‌ను బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అందులో చలపతి తన భార్య అరుణతో తీసుకున్న సెల్ఫీ కనబడింది. ఈ సెల్ఫీనే భద్రతా దళాలు చలపతిని గుర్తించడానికి సాయపడింది. చిత్తూరు జిల్లాకు చెందిన చలపతి ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్‌లో ప్రధానంగా తన కార్యకలాపాలు సాగుస్తూ వస్తున్నారు. అయితే బస్తర్‌లో ఇటీవల తరచు ఎన్‌కౌంటర్లు జరుగుతుండటంతో సేఫర్ ఆపరేషనల్ జోన్‌గా ఒడిశా సరహద్దు సమీపానికి ఆయన షిఫ్ట్ అయ్యారు. మిలటరీ తరహా వ్యూహాలు, గెరిల్లా యుద్ధతంత్రంలో చలపతి నేర్పరని అధికారులు తెలిపారు. ఒడిశాలోని నయాగఢ్ జిల్లాలో 2008 ఫిబ్రవరిలో జరిగిన కీలక దాడి వెనుక చలపతి ప్రధాన సూత్రధారిగా ఉన్నాడు. ఈ దాడి ఘటనలో 13 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన అనంతరమే చలపతిపై రూ.కోటి రివార్డును ప్రకటించారు

వీరధీరసూరన్‌లో విక్రమ్ బిజీబిజీ

కోలీవుడ్ స్టార్ యాక్టర్ చియాన్ విక్రమ్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ స్టార్ హీరో నటిస్తున్న చిత్రాల్లో ఒకటి వీరధీరసూరన్. ఛియాన్ 62 ప్రాజెక్టుగా తెరకెక్కుతున్న ఈ మూవీకి చిత్త (చిన్నా) ఫేం ఎస్‌యూ అరుణ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం 6 గంటలకు ఎక్జయిటింగ్ అప్‌డేట్ అందించబోతున్నారంటూ యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ రియా ఓ సెల్ఫీ వీడియో షేర్ చేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న విడుదల తేదీయే అయి ఉంటుందని అంతా చర్చించుకుంటుండగా.. దీనిపై మరికొన్ని గంటల్లోనే క్లారిటీ రానుంది. క్యూట్ క్యూట్‌గా సాగుతున్న రియా సెల్ఫీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే లాంచ్ చేసిన వీరధీరసూరన్ టైటిల్ టీజర్ పక్కా యాక్షన్ ప్యాక్డ్ కమర్షియల్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు తెలియజేస్తుంది. ఈ చిత్రాన్ని ఏపీలో శ్రీలక్ష్మి మూవీస్, తెలంగాణలో ఎన్‌వీఆర్ బ్యానర్లు విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ మూవీలో కోలీవుడ్ భామ దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య, పాపులర్ మలయాళ నటుడు సూరజ్ వెంజరమూడు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

ఓటీటీ వల్లనే సినిమాలు
ప్లాప్ అవుతున్నాయి : అక్షయ్‌కుమార్



బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఓటీటీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. థియేటర్‌లో వచ్చే సినిమాలు ఓటీటీ (ఓవర్ ది టాప్)ల వలనే ఫ్లాప్ అవుతున్నాయని తెలిపాడు. ఆయన ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'స్కై ఫోర్స్'. ఈ సినిమాతో వీర్ పహరియా బాలీవుడ్‌లో ఎంట్రీ ఇస్తుండగా.. సందీప్ కెవ్లానీ, అభిషేక్ కపూర్ సంయుక్తంగా దర్శకత్వం వహించారు. ఈ సినిమాను రిపబ్లిక్ డే కానుకగా జనవరి 24న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు మేకర్స్. భారత దేశ మొదటి వైమానిక దాడి ఆధారంగా ఈ సినిమా రూపొందగా.. ఇందులో సారా అలీ ఖాన్, నిమ్రత్ కౌర్ కీలక పాత్రలు పోషించారు. జియో స్టూడియోస్, మడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌లపై దినేశ్ విజన్ ఈ సినిమాను నిర్మించాడు. ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా.. ఇండియన్ సినిమా ప్రస్తుతం ఎందుకు ఇంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది?.. ఎందుకు సక్సెస్ రేట్ ఎందుకు ఇంత తక్కువగా ఉందని మీడియా అక్షయ్‌ని ప్రశ్నించగా.. అక్షయ్ సమాధానమిస్తూ.. ఓటీటీల వలనే సినిమాలు థియేటర్‌లో ఆడకుండా ఫ్లాప్ అవుతున్నాయని వెల్లడించాడు. నేను ఈ మధ్య కొంతమందిని కలిసినప్పుడు వారితో సినిమాల గురించి మాట్లాడాను. అయితే వారు సినిమాలు థియేటర్‌లో కాకుండా ఓటీటీలో చూస్తున్నాం అని చెబుతున్నారు. ఒక సినిమా బాక్సాఫీస్ దగ్గర రన్ అవ్వకుండా ఫ్లాప్ అవ్వడానికి ఇదే ముఖ్య కారణం. కరోనా వేవ్ తర్వాత కూడా ఓటీటీలకు అలవాటైన ప్రేక్షకులు ఇప్పుడు థియేటర్‌కి రావడం క్రమంగా తగ్గించారు. ఈ మధ్య ఈ అలవాటు బాగా పెరిగింది అని తెలిపాడు. ప్రేక్షకులు కూడా ఈ మధ్య సెలక్టివ్‌గా సినిమాలు చూస్తున్నారు. వారికి సినిమా నచ్చితేనే థియేటర్‌కి వెళుతున్నారు. లేకుంటే అదే సినిమాను ఓటీటీలో వచ్చే వరకు వెయిట్ చేసి చూస్తున్నారు అంటూ అక్షయ్ చెప్పుకోచ్చాడు.

ఆటోడ్రైవర్‌ను కలిసిన సైఫ్

ముంబైలో ఈ నెల 16న బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై తన ఇంట్లో ఓ దుండగుడు కత్తితో దాడి చేశాడని తెలిసిందే. తెల్లవారుజామున 2 గంటలకు ఇంట్లో దాడి జరగ్గా.. అతన్ని 3.30 నిమిషాలకు లీలావతి ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఘటన జరిగిన సమయంలో తనను వెంటనే ఆస్పత్రికి తీసుకెళ్లి ప్రాణాలు కాపాడిన ఆటోడ్రైవర్ భజన్ సింగ్ రానాను సైఫ్ అలీ ఖాన్ కలిశాడు. దాడి జరిగిన సమయంలో ఆస్పత్రికి తీసుకెళ్లి తనను కాపాడిన భజన్ సింగ్ రానాకు కృతజ్ఞతలు తెలియజేశాడు సైఫ్ అలీఖాన్. భజన్ సింగ్‌తో సైఫ్ అలీఖాన్ దిగిన ఫొటో నెట్టింట వైరల్ అవుతోంది. దాడి జరిగిన సమయంలో సైఫ్ అలీ ఖాన్ రక్తంతో తడిసిపోయాడని, నడవలేని స్థితిలో ఉన్నాడని ఆటో డ్రైవర్ భజన్ సింగ్ ఇప్పటికే మీడియాకు వెల్లడించిన విషయం తెలిసిందే.సైఫ్ ఇంట్లోకి చొరబడిన వ్యక్తి తన వద్ద ఉన్న పదునైన ఆయుధంతో హీరోను పొడిచాడు. సుమారు ఆరు చోట్ల బలమైన కత్తిపోట్లు ఉన్నట్లు లీలావతి ఆస్పత్రి డాక్టర్లు చెప్పారు. రెండు చోట్ల మాత్రం ఆ కత్తి పోట్లు చాలా డీప్‌గా ఉన్నాయని.. ఒక కత్తిపోటు సైఫ్ వెన్నుపూస సమీపంలో డీప్‌గా దిగినట్లు చెప్పారు. మెడ, చేయి, వెన్నులో ఓ పదునైన ఆయుధంతో దాడి చేసినట్లు తెలిపారు. వెన్నులో దిగిన వస్తువును సర్జరీ ద్వారా తొలగించినట్లు వెల్లడించారు.

సినిమా రంగం నాకు ఇష్టం లేదు
: నిత్యా మేనన్

మలయాళ భామ నిత్యా మేనన్ కు దక్షిణాదిలోనే కాదు... బాలీవుడ్ లో కూడా మంచి గుర్తింపు ఉంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నిత్య మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు సినిమా రంగం అంటేనే ఇష్టం లేదని ఆమె చెప్పారు. ఎలాంటి ఒత్తిడి లేకుండా జీవితాన్ని అనుభవించాలనేది తన కోరిక అని... ఏదైనా అవకాశం వస్తే మరో రంగంలోకి వెళ్లాలని కూడా ప్రయత్నించానని తెలిపారు. అయితే జాతీయ అవార్డు తన ఆలోచనలను మార్చిందని చెప్పారు. ఉత్తమ నటిగా తాను అందుకున్న పురస్కారం తన సినీ జీవితానికి ఒక మార్గాన్ని చూపించిందని అన్నారు. మరోవైపు తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత బయోపిక్ లో నిత్యా మేనన్ నటించాల్సి ఉంది. నిత్య కథానాయికగా జయలలిత బయోపిక్ చేస్తున్నట్టు 2019లో ప్రియదర్శిని అనే యువ దర్శకురాలు ప్రకటించారు. 'ది ఐరన్ లేడీ' అనే టైటిల్ పోస్టర్ ను కూడా విడుదల చేశారు. ఇది జరిగి ఐదేళ్లు దాటుతున్నా సినిమా మాత్రం పట్టాల పైకి ఎక్కలేదు. జయ బయోపిక్ పై నిత్య మాట్లాడుతూ... బయోపిక్ చేయాలని తాము ఎంతో ఆశపడ్డామని చెప్పారు. అయితే తాము సినిమాను ప్రకటించిన తర్వాత అదే కథతో 'తలైవి' అనే మూవీ వచ్చిందని తెలిపారు. కొంత కాలానికి 'క్వీన్' పేరుతో వెబ్ సిరీస్ వచ్చిందని చెప్పారు. ఈ రెండు విడుదలయ్యాక... తాము సినిమా చేస్తే రిపీట్ చేసినట్టు అవుతుందని... అందుకే ఆ సినిమాను పక్కన పెట్టేశామని తెలిపారు.

వీల్‌చైర్‌పై రష్మిక
త్వరగా కోలుకోవాలని అభిమానుల పోస్టులు

నేషనల్ క్రష్ రష్మిక మందన్నకి ఇటీవలే ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. రెండు వారాల క్రితం జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయింది. అప్పటి నుంచి రష్మిక ఇంట్లోనే ఉంటూ రెస్ట్ తీసుకుంటున్నారు. తాజాగా రష్మిక వీల్‌చైర్‌పై దర్శనమిచ్చారు. కాలికి కట్టుతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు వచ్చిన రష్మిక.. కారు దిగగానే వీల్‌చైర్‌లో కూర్చుని వెళ్లారు. ఆ సమయంలో ముఖం కనిపించకుండా మాస్క్ పెట్టుకుని, తలకు క్యాప్‌తో దర్శనమిచ్చారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. వీడియో చూసిన నెటిజన్లు రష్మిక త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

మోనాలిసా.
కుంభమేళా టు బాలీవుడ్

ఉత్తర ప్రదేశ్‌లో జరుగుతున్న కుంభమేళాలో ప్రతి రోజు ఎన్నో చిత్ర విచిత్రాలు జరుగుతూ ఉంటాయి. అయితే కొన్ని మాత్రమే సోషల్ మీడియాలో వైరల్ అవుతాయి. కుంభమేళా ఆరంభం అయినప్పటి నుంచి ఒక అమ్మాయి గురించి ప్రముఖంగా సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. ఆ అమ్మాయి పేరు మోనాలిసా. ఇండోర్‌కి చెందిన మోనాలిసా ఫ్యామిలీ కుంభమేళాలో పూసల దండలు, రుద్రాక్ష దండలు అమ్ముకోవడానికి వెళ్లారు. కుంభమేళాలో కొందరు యువకులు ఈమెను చూసి చాలా అందంగా ఉంది అంటూ ఒక వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆమె కళ్లు చాలా స్పెషల్‌గా ఉన్నాయంటూ ఆ వీడియోకు మంచి స్పందన వచ్చింది. కుంభమేళాకు వెళ్లిన వారిలో చాలా మంది ఇప్పుడు మోనాలిసా ఎక్కడ ఉంది అంటూ వెతకడం మొదలు పెట్టారు. ఆమె ఎక్కడ కనిపిస్తే అక్కడ గుంపులుగా ఏర్పడి ఆమెతో సెల్ఫీకి ఎగబడుతున్నారు. ఆమెను కాపాడేందుకు ఒకానొక సమయంలో ఫ్యామిలీ మెంబర్స్‌కి చాలా ఇబ్బందిగా మారింది. సోషల్ మీడియాలో అప్పుడప్పుడు ఇలా వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం. మోనాలిసా సోషల్ మీడియాలో వైరల్ అయిన వెంటనే ఎవరో ఒకరు కచ్చితంగా పిలిచి సినిమా ఆఫర్లు ఇస్తారని అంతా భావించారు. అనుకున్నట్లుగానే బాలీవుడ్ నుంచి మోనాలిసాకి సినిమా ఆఫర్ వచ్చింది. అయితే సినిమా ఆఫర్ పై మోనాలిసా స్పందన ఏంటి అనేది చూడాలి. ! బాలీవుడ్ దర్శకుడు సనోజ్ మిశ్రా తన సినిమాలో కుంభమేళా మోనాలిసాకి ఛాన్స్ ఇవ్వాలని అనుకుంటున్నట్లు చెప్పుకొచ్చాడు. త్వరలోనే మోనాలిసాను కలుస్తాను అన్నాడు. అయితే ఆయన తీయబోతున్న సినిమా ఏంటి, ఆమెను ఏ పాత్ర కోసం ఎంపిక చేయబోతున్నది క్లారిటీ ఇవ్వలేదు. నటిగా చేసే ఉద్దేశ్యం మోనాలిసాకు ఉందా అంటూ కొందరు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బాలీవుడ్ వంటి అతి పెద్ద ఇండస్ట్రీలో నటించే అవకాశాల కోసం లక్షల మంది వెయిట్ చేస్తూ ఉంటారు. అలాంటి అవకాశం వస్తే మోనాలిసా వదులుకోదు అని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మోనాలిసా మేకోవర్ మార్చేసింది. ఇటీవల ఒక బ్యూటీషన్ సోషల్ మీడియాలో మోనాలిసా వీడియోను షేర్ చేసింది. ఆ వీడియోలో మోనాలిసాకి మేకోవర్ చేసింది. ఆ వీడియో సైతం సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మోనాలిసా ఈమధ్య సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది కానీ, ఆమె ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ ఛానల్, ఎక్స్ ఖాతాలు చాలా కాలంగా ఉన్నాయి. ఆమె వీడియోలను షేర్ చేస్తూ ఉండేది. కానీ ఆ వీడియోలు పెద్దగా వైరల్ కాలేదు. కానీ అనూహ్యంగా ఇప్పుడు మోనాలిసాకి మంచి గుర్తింపు దక్కింది. మోనాలిసా కళ్లలో ఉన్న ప్రత్యేకత కారణంగా కచ్చితంగా బాలీవుడ్‌లో మంచి ఆఫర్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. నటిగా తనను తాను నిరూపించుకుంటే కచ్చితంగా సినిమా ఇండస్ట్రీలో ఈమెకు మంచి ఫ్యూచర్ ఉంటుంది. అయితే సినిమాల ఎంపిక విషయంలో కాస్త జాగ్రత్తలు